తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463


# తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com
for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 279 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 21 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




## దుమారం రేపుతున్న సీఎం రేవంత్ లండన్ వ్యాఖ్యలు

మాజీ సీఎం కేసీఆర్‌పై పరోక్షంగా వ్యాఖ్యలు

2లో..



2లో..

## బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టకు సర్వం సిద్ధం

జనవరి 22న ఉద్యోగులందరికీ సెలవు దినంగా ప్రకటించిన రిలీయన్స్ ఇండస్ట్రీస్



2లో..

## మహారాష్ట్రలో ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

5వందల రూ. నోటుపై రాముడి ఫొటో ముద్రించాలని డిమాండ్



## టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపు

రూ.40 లక్షలు ఉన్న ప్రమాద బీమాను రూ.1.12 కోట్లకు పెంచుతూ ఒప్పందం



# కాంగ్రెస్ వైపు ఎంఐఎం మొగ్గు..!

లండన్‌లో సిఎం రేవంత్‌తో అక్బరుద్దీన్ భేటీ

రాజకీయ చర్చకు దారితీస్తోన్న సమీకరణాలు

2లో..

# వ్యవసాయ యూనివర్సిటీ భూములను హైకోర్టుకు ఇవ్వడాన్ని విరమించుకోవాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు





## జాతీయస్థాయిలో క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైంది

మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, జనవరి 20 (తీన్మార్ న్యూస్): జాతీయస్థాయిలో క్రీడలు, క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం యూసుఫ్‌గూడ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో యునిక్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల పాటు జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని అనేక దేశాలు వివిధ క్రీడలను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ

మిగతా 2 లో

## ఒకే దేశం ఒకే ఎన్నిక దేశ సమాఖ్య రాజకీయాలకు మంచిది కాదు

వన్ నేషన్ వన్ ఎలక్షన్ కమిటీ కార్యదర్శికి ఆమ్ ఆద్మీ పార్టీ లేఖ

న్యూఢిల్లి, జనవరి 20 (తీన్మార్ న్యూస్): ఒకే దేశం - ఒకే ఎన్నిక' అనేది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి, దేశ సమాఖ్య రాజకీయాలకు మంచిది కాదని ఆమ్ ఆద్మీ పార్టీ స్పష్టం చేసింది. వన్ నేషన్ -వన్ ఎలక్షన్ ను ఆలోచనను వ్యతిరేకిస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ తెలిపింది. ఈ మేరకు వన్ నేషన్ -వన్ ఎలక్షన్ అత్యున్నత స్థాయి కమిటీ కార్యదర్శి



మిగతా 2 లో



## 45 రోజుల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి నిలిచిపోయింది

మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వ్యాఖ్యలు

.. వివరాలు 2లో

## అప్రెంటిస్ పోస్టుల భర్తీకి టిఎస్ఆర్టీసీ నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్, జనవరి 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆర్టీసీ నిరుద్యోగులకు శుభవార్త తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న డిపోల్లో ఉన్న అప్రెంటిస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం మూడేళ్ల కాల వ్యవధికోసం ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని డిపోల్లో ఉన్న అప్రెంటిస్ పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఏయే

మిగతా 2 లో

# కాంగ్రెస్ వైపు ఎంఐఎం మొగ్గు ?

తెలంగాణ బ్యూరో, జనవరి 20 (తీన్మార్ న్యూస్): పార్మెలెంట్ ఎన్నికలకు ముందు తెలంగాణ రాజకీయాలు మారుతున్నాయి. లండన్ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్‌రెడ్డిని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కలవడం రాజకీయంగా చర్చకు దారితీస్తోంది. సీఎం రేవంత్ రెడ్డితో అక్బరుద్ధీన్ భేటీ కావడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డిని అక్బరుద్ధీన్ కలవడం పట్ల రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బొటాబోటీ మెజార్టీ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చంటూ ప్రతిపక్షాలు హెచ్చరిక వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డిని ఎంఐఎం నేత అక్బరుద్ధీన్ కలవడం సహజంగానే కాంగ్రెస్, ఎంఐఎంలు పరస్పరం కలిసి నడుస్తాయన్న చర్చలను రేకెత్తించింది. ప్రస్తుతం అసెంబ్లీలో 119స్థానాల్లో కాంగ్రెస్‌కు 64, మిత్రపక్షం సీపీఐకి 1 స్థానం, ఎంఐఎంకు 7, బీజేపీకి 8, బీఆరెస్‌కు 39స్థానాలున్నాయి. బీఆరెస్, బీజేపీలు ప్రభుత్వాన్ని పడగొట్టే క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరైనా చేజారినా రేవంత్ ప్రభుత్వం మైనార్టీలో పడే అవకాశముంది. అలాంటి పరిస్థితుల్లో ఎంఐఎం మద్దతు కీలకంగా మారనుంది. సాధారణంగా మజ్లిస్ వ్యూహం అధికార పార్టీతో ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండటం. కాంగ్రెస్ తోనూ అలాగే ఉంటుంది. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడేటప్పుడు మొహమాటాలు పెట్టుకోరు. ఏ స్థాయిలో అవకాశం వస్తే ఆ స్థాయిలో నిలదీస్తారు. కానీ బయట రాజకీయం మాత్రం భిన్నంగా ఉంటుంది. మజ్లిస్ పాతబస్తీలో తమ బేస్ ను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. అందుకే తెలంగాణ అధికార పార్టీతో సన్నిహితంగా ఉండి.. పాతబస్తీలోకి అడుగు పెట్టకుండా చూసు కుంటుంది. మిగతా తెలంగాణ మొత్తం ఆ పార్టకి మద్దతుగా ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీకి అలాగే మద్దతుగా నిలిచింది. కేసీఆర్ మళ్లీ సీఎం అవడానికి చాలా మద్దతు ఇచ్చింది. కానీ కాంగ్రెస్ విజయం సాధించింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు రానున్నాయి. బీఆర్ఎస్ పాత్ర పరిమితంగా కనిపిస్తోంది. జాతీయ స్థాయిలో పోటీ చేయాలన్న ప్రయత్నాలు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో గల్లంతు అయ్యాయి. ఇప్పుడు మజ్లిస్ కు కాంగ్రెస్ తో సన్నిహితంగా ఉండటమే కీలకం. అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ ప్రచారం చేసినా ముస్లిం వర్గాలు బీఆర్ఎస్ వైపు కాకుండా కాంగ్రెస్ వైపు మొగ్గారని ఓటింగ్ సరళిని బట్టి అర్థమవుతుంది. అదిగాక బీజేపీకి వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పోరాడుతుంది. ఇండియా కూటమిని ముందుండి నడిపిస్తుంది. జాతీయ రాజకీయాలు బీజేపీ



నేతృత్వంలోని ఎన్‌డీఏ, కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమిలు అన్నట్లుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో బీఆరెస్, ఎంఐఎంలు ఏదో ఒక పక్షంకు ఎన్నికల ముందు లేదా తర్వాతా మద్దతునివ్వక త ప్పని పరిస్థితి తలెత్తవచ్చు. లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీజేపీ, బీఆరెస్‌ల మధ్య రాష్ట్రంలో త్రిముఖ పోటీ సాగనుంది. ఇంకోవైపు బీజేపీ, బీఆరెస్‌లు లోపాయి అవగాహనకు రావచ్చన్న ప్రచారం కూడా వినిపిస్తున్నది. తెలంగాణలో అధికార పార్టీగా కాంగ్రెస్ మెజార్టీ సీట్లు గెలుచుకుని అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు గాలి వాటం కాదని చాటల్సిన అవసరముంది. ఇటు రాష్ట్రంలోనూ, అటు జాతీయ స్థాయి-ంలోనూ కాంగ్రెస్ విజయానికి మైనార్టీ ఓటర్ల అండ కూడా అవసరమే. ఎంఐఎంకు కూడా బీజేపీ ఓటమే ప్రధాన లక్ష్యమంటుంది. అందుకు పరస్పర రాజకీయ ప్రయోజనాల నేపథ్యంలో కాంగ్రెస్, ఎంఐఎంలు భవిష్యత్తు రాజకీయాల్లో కలిసి సాగాలన్న ఆలోచనకు రావచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్, అక్బరుద్దీన్‌ల భేటీ జరిగి ఉండవచ్చని, రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి సాగినా ఆశ్చర్యం లేదన్న ప్రచారం సాగుతున్నది. అయితే మజ్లిస్ ఎప్పుడూ ఏ కూటమిలో నేరుగా చేరదు.. తెర వెనుక సహకారంకు మాత్రమే పరిమిత మవుతుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఎంఐఎం శాసన సభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీలు లండన్ నగరంలో పర్యటించారు. లండన్ షార్డ్ ను సందర్శించారు. అక్కడ నుండి లండన్ అర్బన్ లేఔట్, అభివృద్ధిని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. 72 అంతస్తుల పైభాగంలో, 309 మీటర్ల పొడవు ఎత్తు నుండి , నిండుగా ఉన్న థేమ్స్ నది లండన్ ఉ త్తరం వైపు ప్రాచీన నగరంతో ఆధునిక పశ్చిమ భాగాన్ని ఎలా కలుపుతుందో పరిశీలించారు. హైదరాబాద్ నగర అభివృద్ధి, మూసీ రివర్ అభివృద్ధి చర్యల కోణంలోనే ఈ పరిశీలన చేశారు. అయితే దీని వెనుక రాజకీయం ఉందనే ప్రచారం సాగుతోంది.

## రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌ను అభినందించిన ఇంటర్‌పోల్




తెలంగాణ బ్యూరో, జనవరి 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌ను ఇంటర్‌పోల్ అభినందించింది. ఈ మేరకు టీడీసీఏకు ఇంటర్ పోల్ శనివారం లేఖ రాసింది. నకిలీ మందులు వ్యాధిని నయం చేయడంలో విఫలం చెందడమేకాకుండా ప్రజారోగ్యానికి పెనుముప్పును కులగజేస్తాయని పేర్కొంది. డీసీఏ అధికారులు మార్కెట్‌లో నకిలీ డ్రగ్స్ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అవిశ్రాంతంగా పని చేస్తున్నారని ప్రశంసించింది. తెలంగాణను నకిలీ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు టీడీసీఏ ప్రయత్నాలు చేస్తుందని చెప్పింది. సన్, గ్లెన్‌మార్క్ అరిస్‌టోర్మికల్ ఫార్మాలకు చెందిన కంపెనీల పేర్లతో నకిలీ డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న డ్రగ్స్ ముఠాగుట్టను బట్టబయలు చేయడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. నకిలీ యాంటీబయాటిక్స్, హైపర్ టెన్షన్, కొలెస్ట్రాల్ మందులను స్వాధీనం చేసుకున్నారని పేర్కొంది. ఇదిలా ఉండగా డిసెంబర్‌లో ఉత్తరాఖండ్ కాశీపూర్ నుంచి కొరియర్ ద్వారా హైదరాబాద్‌కు వచ్చిన రూ.26లక్షల విలువైన నకిలీ మందులను డీసీఏ స్వాధీనం చేసుకుంది. ఈ నెల 3న డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ నుంచి కొరియర్ ద్వారా రాష్ట్రానికి వచ్చిన నకిలీ యాంటీబయాటిక్స్ మెడిసిన్ రాకెట్ గుట్టును రట్టు చేసింది. హైదరాబాద్ నగర పరిధిలోని ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్‌లో నిర్వహించిన దాడుల్లో రూ.22.95 లక్షలు మందులను పట్టుకున్నది.

## దుమారం రేపుతున్న సీఎం రేవంత్ లండన్ వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో, జనవరి 20 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీని వంద మీటర్ల లోతులో బొంద పెడతామంటూ లండన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. మాజీ సీఎం కేసీఆర్‌పై పరోక్షంగా వ్యాఖ్యలు చేస్తూ పులి బయటకు వస్తే, బోనులో బంధిస్తామంటూ రేవంత్ హెచ్చరించారు. ఈ క్రమంలోనే తాజాగా సీఎం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మండిపడ్డారు. 100 మీటర్ల లోపల పార్టీని బొందపెట్టే సంగతి తర్వాత చూద్దామని.. వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలపై దృష్టిపెట్టాలంటూ కేటీఆర్ హితబోధ చేశారు. అహంకారంతో మాట్లాడిన రేవంత్ వంటి నేతలను బీఆర్ఎస్ తమ ప్రస్థానంలో చాలామందిని చూసిందని చెప్పారాయన. తెలంగాణ జెండాను ఎందుకు బొంద పెడుతావ్ అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తెచ్చినందుకా అని నిగ్గదీసి అడిగారాయన. దీంతోపాటు కరెంట్ బిల్లులపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ జనవరి నెల కరెంటు బిల్లులు ప్రజలు ఎవరూ కట్టవద్దని పిలుపునిచ్చారు. కరెంటు బిల్లుల గురించి అడిగితే అధికారులకు సీఎం గతంలో చేసిన మాటలను చూపించాలని కేటీఆర్ సూచించారు. సోనియా గాంధీ బిల్లు కడతారని రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారని ఆయన వివరించారు. కరెంటు బిల్లు ప్రతులను సోనియా ఇంటికి పంపించాలని ప్రజలను కోరారు. హైదరాబాద్‌లోని ప్రతి ఒక్క మీటర్‌కి గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్తు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## జాతీయస్థాయిలో క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైంది

మొదటి పేజీ తరువాయి

స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయని చెప్పారు. మన దేశంలో కేవలం క్రికెట్ అనే క్రీడ మాత్రమే ఉన్నట్లుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని అన్నారు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలలో ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు ఇలాంటి పోటీలను వేదికగా చేసుకొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కరాటే పోటీలలో 10 రాష్ట్రాలకు చెందిన సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు రాజేశ్వరి చౌహాన్, నరేష్, సహదేవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అప్రెంటిస్ పోస్టుల భర్తీకి టిఎస్ఆర్టీసీ నోటిఫికేషన్ జారీ

మొదటి పేజీ తరువాయి

రీజియన్స్‌లో ఎన్ని ఖాళీలు ఉన్నాయి.. ఎవరు అర్హులు.. ఎలా దరఖాస్తు చేసుకోవాలి.. లాంటి పూర్తి వివరాలు పరిశీలిస్తే.. నోటిఫికేషన్‌లో భాగంగా మొత్తం 150 ఖాళీలను భర్తీ చేయనున్నారు. వీటిలో హైదరాబాద్ రీజియన్ (26), సికింద్రాబాద్ రీజియన్ (18), మహబూబ్ నగర్ రీజియన్ (14), మెదక్ రీజియన్ (12), నల్గొండ రీజియన్ (12), రంగారెడ్డి రీజియన్ (12), ఆదిలాబాద్ రీజియన్ (09), కరీంనగర్ రీజియన్ (15), ఖమ్మం రీజియన్ (09), నిజామాబాద్ రీజియన్ (09),
వరంగల్ రీజియన్ (14) ఖాళీలు ఉన్నాయి. నాన్ ఇంజనీరింగ్ విభాగంలో ఉన్న ఖాళీలకు బీకామ్, బీఎస్సీ, బీఏ, బీబీఏ, బీసీఏ పూర్తి చేసి ఉండాలి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. శిక్షణ వ్యవధి మూడేళ్లుగా ఉంటుంది. మొదటి, రెండు, మూడు సంవత్సరాలకు వరుసగా నెలకు రూ.15000, రూ.16000, రూ.17000 స్టైఫండ్ చెల్లిస్తారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీగా ఫిబ్రవరి 16వ తేదీని నిర్ణయించారు. టీఎస్ఆర్టీసీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకునే ముందు %షషష.అఫ్ం.వనబఎఫ్అశీఅ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్‌లో అభ్యర్థులు వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. పూర్తి వివరాల కోసం టీఎస్ఆర్టీసీ వెబ్‌సైట్ సందర్శించమని అధికారులు తెలిపారు.

## వ్యవసాయ యూనివర్సిటీ భూములను హైకోర్టుకు ఇవ్వడాన్ని విరమించుకోవాలి



తెలంగాణ బ్యూరో, జనవరి 20 (తీన్మార్ న్యూస్): వ్యవసాయ యూనివర్సిటీ భూములను హైకోర్టుకు ఇవ్వడాన్ని సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విరమించుకోవాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ డిమాండ్ చేశారు. తక్షణమే జీవో నెంబర్ 55ని విరమించుకోకుంటే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీ విద్యార్థులు 12 రోజులుగా చేపట్టిన నిరసన కార్యక్రమాలకు ఆర్ఎస్ ప్రవీణ్ శనివారం మద్దతు ప్రకటించారు. ఇలాంటి కీలకమైన నిర్ణయాలు ఎవ్వరితో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదని సీఎం రేవంత్ రెడ్డికి హితవు పలికారు. జీవో నెంబర్ 55ను రద్దు చేసి తెలంగాణకు గుండెకాయ వంటి వర్సిటీని కాపాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఏళ్ల తరబడి సేంద్రీయ వృక్ష సంపద, 20 నుంచి 40 ఏళ్ల పైగా ఉన్న వాటిని నాశనం చేయడం కంటే మరొక నీచ సంస్కృతికి మరొకటి లేదని మండిపడ్డారు. ఈ చర్య వల్ల అరుదైన పక్షులు, జంతు, వృక్షజాతి ఉనికి ప్రశ్నార్థకరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలను చేజేతులా నాశనం చేసినట్టు అవుతుందని అన్నారు. రైతు కుటుంబాల నుంచి వచ్చిన మనమే రైతు మెడ నొక్కినట్లవుతుందన్నారు. తరాల తరబడి పెంచిన మెడిషనల్ ప్లాంట్స్, విత్తన బండాగారాన్ని నాశనం చేసి చరిత్ర హీనులుగా మిగిలిపోవద్దని సూచించారు. అవసరమైతే బడా నేతలు గతంలో కబ్జా చేసిన కేబీ, ఇందిరా వంటి పార్కులలలో హైకోర్టు నిర్మించాలని ఆయన సవాలు విసిరారు. రాష్ట్రానికి మంచి చేయాలి తప్ప నాశనం చేయాలని చూస్తే సహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థులకు తాము అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఇది రైతు రాజ్యమని చెప్పి రైతులకే ఎసరు పెట్టే పద్దతి మార్చుకోవాలని సూచించారు. అనంతరం ర్యాలీగా బయోడైవర్సిటీ పార్కుకు వెళ్లి అక్కడ మొక్కలు నాటారు.

## 45 రోజుల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి నిలిచిపోయింది

తెలంగాణ బ్యూరో, జనవరి 20 (తీన్మార్ న్యూస్): 45 రోజుల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ఆయన తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. కరీంనగర్‌లో బీజేపీ, బీఆర్ఎస్ మధ్యే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ ఉంటుంది. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ఇంకా తెలియదు. 2014లో మోడీ ప్రభుత్వంలో కరీంనగర్‌లో బీఆర్ఎస్ గెలిచింది. పొన్నం ప్రభాకర్ తరవాత కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకు రాలేదు. ఎమ్మెస్సార్ కూడా బీఆర్ఎస్ సపోర్ట్‌తోనే గెలిచారు. కాంగ్రెస్‌ను కూల్చాల్సిన అవసరం మాకు లేదు. ప్రజా తీర్పును గౌరవిస్తాం. 1999లో చంద్రబాబు నెల రోజుల్లోనే ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించారు. ఆ ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై పడింది. అలాగే, ప్రభుత్వ తీరును బట్టి ప్రభావం ఉంటుంది. బీఆర్ఎస్‌ను ఎవరూ చీల్చలేరు. మేమంతా కలిసే ఉంటాం. ఎవరు తప్పు చేసినా చట్టపరంగా శిక్ష అనుభవించాల్సిందే. కరీంనగర్ కార్పొరేషన్‌లో అవిశ్వాసం ఉండబోదు. 45 రోజుల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి నిలిచిపోయింది. కరీంనగర్ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల విషయంలో రాజకీయాలు వద్దు అని గంగుల హితవు పలికారు.

## బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టకు సర్వం సిద్ధం

తెలంగాణ బ్యూరో, జనవరి 20 (తీన్మార్ న్యూస్): అయోధ్య రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టకు సర్వం సిద్ధమైంది. దేశవ్యాప్తంగా రామ నామంతో మారుమోగుతోంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన కోట్లాది మంది ప్రజల స్వప్నం సాకారం కానుంది. జనవరి 22వ తేదీన అయోధ్య రామయ్య భక్తులకు దర్శనమివ్వనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలకు హాఫ్ డే హాలీడేను ప్రకటించింది. జనరి 22వ తేదీన అన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలు మధ్యాహ్నం 2.30 గంటల వరకు కార్యాలయాలకు సెలవును ప్రకటిస్తూ కేంద్రం అధికారిక ప్రకటన చేసింది. ఇక మరికొన్ని రాష్ట్రాల్లో పాఠశాలలకు సెలవులు సైతం ప్రకటించాయి. యూపీ, హరియాణా, మధ్యప్రదేశ్‌లో, గోవా, మహారాష్ట్ర ప్రభుత్వాలు జనవరి 22వ తేదీన స్కూళ్లకు సెలవులను ప్రకటించాయి. ఇక రాజస్థాన్, త్రిపుర, ఛత్తీస్‌గఢ్, అస్సాం, ఒడిశాలో హాఫ్ డే హాలీడేను ప్రకటించాయి. ఇదిలా ఉంటే తాజాగా దేశంలో అతిపెద్ద వ్యాపార సంస్థల్లో ఒకటైన రియల్స్ కీలక నిర్ణయం తీసుకుంది. అయోధ్య రామయ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భాన్ని పురస్కరించుకొని తమ ఉద్యోగులకు సెలవును ప్రకటించింది. దేశ వ్యాప్తంగా ఉన్న పనిచేస్తున్న తమ ఉద్యోగులందరికీ జనవరి 22న సెలవు దినంగా ప్రకటిస్తూ రియలన్స్ ఇండస్ట్రీస్ ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా సేవలు అందిస్తోన్న సంస్థ సిబ్బందికి ఈ సెలవు వర్తిస్తుందని తెలిపింది. జవనరి 22న సెలవు ప్రకటించిన తొలి ప్రైవేట్ కంపెనీ రియలన్స్ కావడం విశేషం. ఇదిలా ఉంటే అయోధ్య రామయ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. ఇప్పటికే దేశంలోని పలువురు సెలబ్రిటీలకు ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ఆహ్వానాలు అందాయి. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా పండితులు విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేయనున్నారు.

## మహారాష్ట్రలో ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో, జనవరి 20 (తీన్మార్ న్యూస్): మహారాష్ట్రలో ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 5వందల రూపాయల నోటుపై రాముడి ఫొటో ముద్రించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అమెరికా, థాయ్‌లాండ్, యూరప్ సహా పలు దేశాల్లో కరెన్సీపై హిందూ దేవుళ్ల ఫొటోలు ముద్రించారని అన్నారు. 5వందల రూపాయల నోటుపై రాముడి ఫొటో ముద్రించాలని 100 కోట్ల మంది హిందువుల డిమాండ్ చేస్తున్నారని రాజాసింగ్ అన్నారు. దేశంలో వక్ఫ్ బోర్డు పేరిట ఉన్న భూములను రిలీజ్ చేయాలని రాజాసింగ్ అన్నారు. దేశ విభజన సమయంలో మనదేశ ప్రజలను హత్య చేసిన వారి ఆస్తులు కాపాడేందుకు నెహ్రూ వక్ఫ్ చట్టం తెచ్చాడని రాజాసింగ్ ఆరోపించారు. మహారాష్ట్రలోనే వక్ఫ్‌బోర్డ్ పేరుతో 10 లక్షల ఎకరాలు ఉన్నాయని 2009 వరకు 4 లక్షల ఎకరాలు మాత్రమే ఉండేవని అన్నారు. ఈ వక్ఫ్ బోర్డు భూములను మహారాష్ట్ర సర్కార్ రిలీజ్ చేయాలని రాజాసింగ్ చేశారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక దేశ సమాఖ్య రాజకీయాలకు మంచిది కాదు

మొదటి పేజీ తరువాయి

నితేన్ చంద్రకు లేఖ రాసింది. దేశంలో ఒకే ఎన్నిక విధానం హంగ్ అసెంబ్లీని ఎదుర్కోదని, ఫిరాయింపులు, హార్స్ ట్రేడింగ్‌ను క్రియాశీలకంగా ప్రోత్సహిస్తుందన్నారు. అదే సమయంలో దీనిద్వారా ఆదా వ్యయం కూడా వార్షిక బడ్జెట్‌లో 0.1శాతం మాత్రమేనని పేర్కొన్నారు. 'వన్ నేషన్ -వన్ ఎలక్షన్ ను కాంగ్రెస్ పార్టీ కూడా వ్యతిరేకించింది. ఈ మేరకు కమిటీకి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే లేఖ రాశారు. దీనిని అమలు చేయాలంటే రాజ్యాంగంలో పెద్దఎత్తున మార్పులు చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు.

## టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపు

హైదరాబాద్, జనవరి 20 (తీన్మార్ న్యూస్): టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ప్రమాద బీమా పెంచింది. రూ.40 లక్షలు ఉన్న ప్రమాద బీమాను రూ.1.12 కోట్లకు పెంచుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో ప్రమాద బీమా పెంపుపై టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, యూబీఐ సీజీఎం అండ్ జోనల్ హెడ్ భాస్కర్ రావు శనివారం ఒప్పందం చేసుకున్నారు. ఫిబ్రవరి 1 వ తేది నుంచి ఈ ప్రమాద బీమా అమల్లోకి వస్తుంది. ఈ సందర్భంగా టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఎలాంటి ప్రీమియం చెల్లింపు లేకుండా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను పెంచడం శుభపరిణామమని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బంది కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రమాద బీమాను పెంచాలని కోరగానే అంగీకరించిన యూబీఐ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ కింద రోడ్డు ప్రమాదాల్లో మరణించిన 12 మంది సిబ్బంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.40 లక్షల చొప్పున అందజేశామని తెలిపారు. గతంలో శాలరీ శ్లాబులతో ప్రమాద బీమా ఇచ్చేవారని, ఈ కొత్త ఒప్పందంలో శాలరీ శ్లాబులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క సిబ్బందికి రూ.ఒక కోటి ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. రూపే కార్డు ఉంటే మరో రూ.12 లక్షల బీమా అందుతుందని వివరించారు. సిబ్బంది, ఉద్యోగుల శాలరీ అకౌంట్స్‌ను రెండేళ్ల క్రితం యూబీఐకి టీఎస్ఆర్టీసీ యాజమాన్యం మార్చిందని సజ్జనార్ తెలిపారు. ఈ ఖాతా ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఉందని చెప్పారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబ సభ్యులకు సంస్థ ఈ స్కీమ్ అండగా నిలుస్తోందని, వారు ఆత్మ స్థైర్యం, ధైర్యం కోల్పోకుండా ఉండేందుకు బాధిత కుటుంబానికి ఆసరాగా నిలుస్తుందన్నారు. యూబీఐ ఉచిత ప్రమాద బీమాపై సిబ్బందికి అవగాహన కల్పించాలని అధికారులకు సజ్జనార్ సూచించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి ఎక్కడ?

ఒకనాడు బాబ్రీమసీదు ఉన్నచోటనే నేడు రామాలయాన్ని ప్రారంభిస్తున్న సందర్భం ఇది. భారత దేశం అధిక సంఖ్యాకుల విశ్వాసాలవైపు చాలా వేగంగా ప్రయాణిస్తోంది. ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటం నుంచి మనం ప్రయాణించి వచ్చిన మార్గాన్ని, విభిన్న విశ్వాసాలు కల దేశాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. ప్రజాస్వామ్య దేశంలో పల్లవిస్తున్న బలమైన హిందూత్వంపై లౌకికత్వం ఒక నిరసన వ్యక్తం చేస్తోంది. 'దేశ విభజన జరిగినట్టయితే అవతలి వైపు ఉండే మైనారిటీల పరిస్థితి ఏమిటని మనం ఆలోచించాలి. కనుక మైనారిటీల హక్కుల్ని వాయిదా వేయాలి' అని మహావీర్ త్యాగి అనే కాంగ్రెస్ సభ్యుడు 1947 మే ఒకటవ తేదీ జరిగిన రాజ్యాంగ సభలో కోరారు. దానికి అంబేద్కర్ సమాధానం చెపుతూ 'మైనారిటీల హక్కులుకూడా హక్కులే. ఇతర దేశాల విధానాలననుసరించి మన దేశంలోని మైనారిటీలను బందీలుగా చూడకూడదు' అని హితవు పలికారు. 'రాజ్యాంగంలోని 18వ అధికరణంలో మైనారిటీలకు కల్పించిన హక్కులు ఎలాంటి మినహాయింపులు లేకుండా ప్రతి ఒక్క మైనారిటీకి వర్తిస్తాయని నేను భావిస్తున్నాను' అన్న అంబేద్కర్ చెప్పిన భావనతో వలస పాలనానంతర జీవితం ప్రారంభమైంది. కాన్పూర్‌లో 1931లో జరిగిన మతఘర్షణల అనంతరం కరాచీలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక హక్కులపైన ముసాయిదా తయారు చేసింది. ప్రతి పౌరుడు తనకిష్టమైన మతాన్ని అనుసరించవచ్చని ఆ ముసాయిదా చెపుతోంది. తరువాత అదే సంవత్సరం మార్చి 31వ తేదీన కరాచీలో జరిగిన బహిరంగ సభలో గాంధీజీ ప్రాథమిక హక్కులను ప్రతిపాదించారు. 'మనం సహనాన్ని పెంపొందించుకోవాలి. మతపరమైన తటస్థత చాల ముఖ్యం. హిందువులకు స్వరాజ్యం ఎంత ముఖ్యమో, ముస్లింలకు కూడా అంతేముఖ్యం. ఈ రోజు నుంచే రోజువారీ మన కార్యక్రమాల్లో ప్రభుత్వం తటస్థత పాటించాలనే సూత్రాన్ని స్వీకరిద్దాం' అని గాంధీజీ ముగించాడు. మనకు లౌకిక, స్వతంత్ర భారత దేశాన్ని ప్రజాస్వామ్యమే అందించింది. కొంత మంది కవులు కలిసి 1936లో 'ప్రొగ్రెసివ్ రైటర్స్ అసోసియేషన్' ను ఏర్పాటు చేసి, స్వాతంత్ర్య పోరాటాన్ని మరింత ఉత్తేజపరచడానికి అనేక గీతాలు రాశారు. ఈ రోజు మన దేశంలో హిందీ, ఉర్దూగా విభజన జరిగిపోయింది. 'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదాన్నిచ్చిన మౌలానా హస్రత్ మొహానీని ఈ రోజు మనం మర్చిపోయాం. ఈ నినాదం స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ గీతమై మోగింది.' ఆజాదీ ఏ కామిల్' (సంపూర్ణ స్వాతంత్ర్యం) అని ఆయన 1921లోనే కోరారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు ఉరికంబాలెక్కడానికి వెళుతూ కూడా 'ఇంక్విలాబ్ జిందాబాద్' అన్ననినాదాలు చేశారు. 'దుష్మనోంకా గోలియోంక హం సామ్నా కరేంగే, ఆజాద్ హి రహేహై, ఆజాద్ హి రహేహై" (శత్రువు తుపాకీ తుటాకు ఎదురొడ్డి నిలబడతాం. స్వతంత్రులవుతున్నాం, స్వతంత్రులుగానే కొనసాగుతాం) అని చంద్రశేఖర్ ఆజాద్ రాశారు. 'మేరా నారా, ఇంక్విలాబ్ ఓ ఇంక్విలాబ్' (నానినాదం విప్లవం) అని జోష్ మలిహాబాది అనే విప్లవ కవి కూడా చైతన్యపరిచారు. హిందు ముస్లిం కవుల మధ్య తేడా ఎలా చూపించగలం? ఇరువురూ స్వాతంత్ర్యాన్ని కోరుకున్నారు. ఇరువురూ అద్భుతమైన కవిత్వాన్ని రాశారు. 'సాధారణ ప్రజలను పట్టించుకోకుండా ఖరీదైన భవనాల్లో నివసించలేం' అని సజ్జద్ జహీర్ తన ఆత్మకథలో రాశారు. భారత దేశంలో ఫాసిస్టు వ్యతిరేక పవనాలు 1930లోనే వీచాయి. సమాజంలో అన్యాయానికి వ్యతిరేకంగా సాహితీ ఉద్దండులు నిలబడ్డారు. ద్విజాతి సిద్ధాంతంపై ఇస్లామిక్, హిందూత్వవాదులకు, అభ్యుదయ రచయితలకు మధ్య భిన్నాభిప్రాయాలేర్పడ్డాయి. బిషామ్న్, బల్‌రాజ్‌సహాని, పృథ్వీరాజ్‌కపూర్, రాజ్‌కపూర్, షమ్మికపూర్, దేవానంద్ సహా అనేక మంది నటులు, జాన్ నిసార్ అక్తర్, సాహిర్ లుధియాన్వి, సర్దార్ జాఫ్రి వంటి కవులు 1946లో మతోన్మాదానికి, పేదరికానికి వ్యతిరేకంగా మాట్లాడారు. బొంబాయిలో ప్రదర్శన కూడా నిర్వహించారు. భారత దేశం స్వాతంత్ర్యానంతరం గాయపడి రెండుగా విభజితమైంది. స్వాతంత్ర్యం కోసం విభజన అనే మూల్యం చెల్లించవలసి వచ్చింది. అనేక మంది అభ్యుదయ కవులు దేశ విభజనను వ్యతిరేకించారు. విభజనతో వారి హృదయాలు బరువెక్కాయి. పాకిస్తాన్‌కు వెళ్ళిపోవాలని భావించిన ఫరాజ్ అనే కవి ఇలా రాశాడు. 'ఒక దేశాన్ని విభజించి పాకిస్తాన్‌ను సృష్టించినందుకా మనం ఉత్సవాల చేసుకుంటున్నది? స్వాతంత్ర్యం, దేశ విభజన అనేవి 1947 ఆగస్టుకు రెండు ముఖాలవంటివి. ధ్వంసమైన కార్యక్షేత్రాలు, ప్రార్థనాలయాలు, ఇళ్ళశకలాల మధ్య ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని రాయడం ఒక అద్భుతం. ప్రజాస్వామ్యంపై విశ్వాసాలు సడలిపోతున్న స్థితిలో స్వాతంత్ర్యం ఒక నూతన శకాన్ని ప్రారంభించింది. రాజ్యాంగ రచయితల ముందు ఒక అద్భుత మైన ధ్యేయముంది. భిన్నభాషలు, విలక్షణమైన ఆచారాలు, అనేక ప్రాపంచిక దృక్పథాలు, రాజకీయాల్లో భిన్నవ్యక్తీకరణలు ఉన్నాయి. ప్రజలు ఒకరికొకరు కొత్తగా కనిపిస్తున్నారు. దేశంలోని చాలా చోట్ల ప్రజాస్వామ్యం కూడా పరాయిదిగా అనిపిస్తోంది. రక్తపాతం, మారణహోమంతో పాటు స్వాత్యంత్ర్య వచ్చింది. సామాజిక అసమానతలు అలాగే ఉన్నాయి. మిగతా ప్రజలకంటే అధికులమనే భావన చదువుకున్న వారిలో ఏర్పడింది. క్షేత్ర స్థాయి నుంచి కుల, మత ప్రాతిపదికగా వివక్ష కొనసాగుతోంది. అభ్యుదయ కవులు సామరస్య భారతదేశాన్ని సృష్టించడం తమ కర్తవ్యంగా మరొకసారి భావించారు. మత సరిహద్దులకు అతీతంగా సమానత్వంపైన దృష్టి సారిస్తూ కవులు అనేక గేయాలు రాశారు. పి.ఎల్. సంతోషి దర్శకత్వంలో 1960లో వచ్చి 'బర్సాకి రాత్' సినిమాలో షాహిర్ లూధియాన్వి 'ఏ ఇషాక్ ఇషాక్ హై ఇషాక్' అంటూ కవ్వాలి పాట రాశారు. ఈ పాటలో 'నువ్వు హిందువు కావచ్చు, ముస్లిం కావచ్చు ప్రేమ ఉచితం, దానిలోనే ధర్మం ఉంది నమ్ము' బి.ఆర్ చోప్రా 1961లో తీసిన 'ధర్మపుత్ర' సినిమాలో రాసిన పాటకు అర్థం 'నీవు కాబాలో నివసించినా, కాశీలో నివసించినా, నీవు రామ్ అన్నా, రహీం అన్నా నీవు ఒక దేవుడికి చెందిన మనిషివి'. సామాజిక ఒడంబడికగా రాజ్యాంగం రాజ్యాంగం అనేది ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సామాజిక ఒడంబడిక లాంటిది. అది ప్రజల మధ్య కూడా సంబంధాలను ఏర్పాటు చేస్తుంది. మత రాజకీయాల వల్ల విడిపోయిన ప్రజలందరినీ ఒకే ప్రజాస్వామిక రాజకీయ వర్గంగా అది ఏర్పాటు చేసింది. కులం, మతం అనే అసహజమైన భయానికి ప్రత్యామ్నాయంగా విశ్వమానవులు, సంఘీభావం, స్నేహం అంటే ఏమిటో తెలియచెప్పింది.

## ఉమ్మడి మండలాల ఇంటర్ స్కూల్ కబడ్డీ కాంపిటేషన్ పోటీలు

**– రన్నర్.గా మోడల్ స్కూల్ విద్యార్థులు**



పెబ్బేరు, జనవరి 20(తీన్మార్ న్యూస్): శ్రీ కృష్ణవేణి హై స్కూల్ పెబ్బేరు నందు పెబ్బేరు శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలాల ఇంటర్ స్కూల్ కబడ్డీ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ యొక్క కాంపిటీషన్లో రెండు మండలాల నుంచి పది స్కూలు పాల్గొన్నారు. కబడ్డీ కాంపిటీషన్ ముగింపు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రాఘవేందర్ గౌడ్ ముఖ్య అతిథులుగా మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ జయరాములు, శ్రీరంగాపూర్ జడ్పీహెచ్ఎస్ పీఈటి నిరంజన్ గౌడ్, జడ్.పి.హెచ్.ఎస్ పెబ్బేర్ హై స్కూల్ పిటి మద్దమ్మ, పెబ్బేర్ మోడల్ స్కూల్ పీఈటి కమలాకర్, కృష్ణవేణి స్కూల్ పిఈటి అనిల్, మ్యాచ్ రిఫరల్ గా వ్యవహరించారు. మీ యొక్క కాంపిటీషన్లో విజేతలైన శ్రీరంగాపూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులకు ఎంఈఓ జయరాములు మరియు రాఘవేందర్ గౌడ్, విన్నర్ కప్ అందజేశారు. అదేవిధంగా రన్నర్ గా నిలిచినటువంటి మోడల్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కృష్ణవేణి పాఠశాల ఉపాధ్యాయులు కాశీ విశ్వనాథ్, వెంకటేష్ గౌడ్, హరీష్, సినోజ్ రవికుమార్, సురేష్, రామకృష్ణ గౌడ్, తదితరు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొన్నారు.

## ప్రజల ప్రశంసలు పొందిన డెక్కన్ సిమెంట్స్ ప్రత్యేక వైద్య శిబిరం



పాలకవీడు, జనవరి 20(తీన్మార్ న్యూస్): తేదీ జనవరి 20 శనివారం నాడు సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ వారు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన సుమారు 380 మంది ప్రజల కోసం వైద్యము ఔషధములు ఆహారము నీరు ప్రత్యేక రవణ సౌకర్యం లాంటి అన్ని రకాల వసతులతో పరిశుభ్రమైన వాతావరణంలో సంస్థ స్కూల్ ఆడిటోరియం నందు మాక్స్ కేర్ హాస్పిటల్స్ మిర్యాలగూడ వారిచే పిల్లల వ్యాధులు, స్త్రీల గర్భకోశ వ్యాధులు, ఎముకల వ్యాధులు, కంటి సమస్యలు, సాధారణ సమస్యలకు సంబంధించిన సమస్యలపై "ఉచిత వైద్య శిబిరం" నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఎన్ నాగమల్లేశ్వరరావు ప్రారంభించారు. పిల్లలు పెద్దలు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సమీప గ్రామాల విద్యార్థి విద్యార్థులకు ఆరోగ్య రక్షణ పద్ధతులపై అవగాహన కలిగేలా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరంలో మాక్స్ కేర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ మౌనిక, డాక్టర్ వికాస్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ గౌతమి, పిఆర్ఓ గంగరాజు తోపాటు సంస్థ వివిధ శాఖలధిపతులు, సిబ్బంది, పాల్గొన్నారు. ఇష్టంగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసి ఆహారం మీరు ఉచిత రవాణా సౌకర్యము కలిగించిన డెక్కన్ సిమెంట్ లిమిటెడ్ యాజమాన్యానికి సమీప గ్రామాలైన శూన్యం పాడు, చెరువు తండా, కొత్త తండా, కల్మెట్ తండా, రావిపహాడ్, మహంకాళి గూడెం, దేవలా తండా, గ్రామాల ప్రజలందరూ ధన్యవాదాలు తెలియజేశారు.



## ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ గా తొర్రి సురేష్



భువనగిరి టౌన్, జనవరి 20(తీన్మార్ న్యూస్): పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొర్రి సురేష్ ని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ గా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు, గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చేస్తున్న కృషిని గుర్తించి అధిష్టానం ఆదేశానుసారం ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తొర్రి సురేష్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తించి నాకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ గా పార్టీ కోసం పని చేయడానికి అవకాశం కల్పించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు నాగరి ప్రీతం కి ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ కి జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డ కి భువనగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలు అందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి కోసం రాబోవు పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తీవ్రంగా శక్తికి మించి పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు ఏగూరి ఉదయ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోకల యాదగిరి, నాయకులు మహంకాళి సురేష్, రెంటాల ప్రవీణ్, పోకల సాయికుమార్, వాకిటి కుమార్, కొంగరి మహేష్, తొర్రి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**
**– ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపెయిన్ తనిఖీ చేసిన కలెక్టర్**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 20(తీన్మార్ న్యూస్): 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి యువతి, యువకులందరు ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు ఈ నెల 20,21 తేదీలలో జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం నల్గొండ పట్టణం లో ప్రగతి జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు 116,117, కాకతీయ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన 115 పోలింగ్ కేంద్రాలనందు ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వారిగా అర్హులైన నూతన ఓటర్లను గుర్తించాలని, 18 సంవత్సలు నిండిన యువతి, యువకులతో పాటు దివ్యాంగులు మరియు ట్రాన్జెండర్ లను ఓటర్లుగా నమోదుచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటర్లకు వారి వివరాలలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడం జరుగుతుందని, బిఎల్ఓ లు ఇంటింటి సర్వే ద్వారా ఓటర్లను చైతన్యవంతులను చేయాలని, చనిపోయిన వారి వివరాలను జాబితా నుండి తొలంగించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో బూత్ లెవెల్ అధికారులు అందుబాటు లో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి, తహశీల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని కాపాడాలి



పాలకవీడు, జనవరి 20(తీన్మార్ న్యూస్): సాగర్ నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని శనివారం నాడు పాలకవీడు మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మాట్లాడుతూ సాగర్ నీరు రాక భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో నీరు లేక బావుల్లో నీరు లేక వేసిన పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి ఉన్నదని ఆయన అన్నారు. ముఖ్యంగా జాన్పాడు మేజర్ కింద రైతు వేసిన పంట పొలాలు ఎండిపోయే దశలో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన స్థానిక ఎమ్మెల్యే ఉత్తంకుమార్ రెడ్డి గారు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నందున రైతాంగ యొక్క సమస్యలు అర్థం చేసుకొని సాగర్ నీటిని విడుదల చేసి పంటలు కాపాడే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పగడాల మట్టేష్, మాజీ సర్పంచు సుంకరి క్రాంతి కుమార్, మాజీ సర్పంచ్ రైతు సంఘం నాయకులు గుర్రం ధనమూర్తి, కొప్పు రామకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులంతా ఓటు నమోదు చేసుకోవాలి



**– తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి**

ఆలేరు, జనవరి 20(తీన్మార్ న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదుహ చేసుకోవాలని తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కొలనుపాక, రాఘవపురం గ్రామాలలో ఓటర్ నమోదు శిబిరాలను సందర్శించి ఓటర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా బిఎల్ఓ లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరేంద్ర చారి, బిఎల్వో లు మామిడాల నరసింహులు, ఎండి సమీర్, అరుణ, రాములు, సంపత్, తదితరులు ఉన్నారు.

## కంచిరావుపల్లి గ్రామ పంచాయతీకి నోటీసులు




పెబ్బేరు, జనవరి 20(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి నోటీసులు జారీ అయ్యాయి. గ్రామ పంచాయతీలో జరిగిన అవకతవకలపై విచారించాలని కంచిరావుపల్లి గ్రామానికీ చెందిన రాఘవేంద్ర గౌడ్ ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 24న ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు కంచిరావుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహిస్తారని మండల ప్రజా పరిషత్ అధికారి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విచారణ నిమిత్తం కంచిరావుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పూర్తి రికార్డులతో హాజరుకావాలని సూచించారు.

## సౌకర్యాలపై శీతకన్ను

కరీంనగర్ :జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం నిత్యం అనేక మంది వస్తుంటారు. వీరి ద్వారా ఆర్టీఏకు లక్షలాది రూ పాయల ఆదాయం వస్తుంది. అలాంటి చోట సరైన సౌకర్యాలు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడకు వచ్చే వాహన దారులు సమస్యలతో సతమతమవుతున్నారు. గదులు లేక చెట్ల కింద ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తు న్నారు. ఆ ప్రాంతంలో తాగునీటి సౌకర్యం కూడా కల్పించడం లేదని వాహనదారులు అంటున్నారు. దాహం వేస్తే కార్యాలయంలోకిగానీ రోడ్డుమీదకు గానీ వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధి నిర్వహణలో ఉండే ఎంవీఐ, ఏఎంవీఐ, ఇతర సిబ్బంది కూడా చెట్ల కింది నుంచే విధులు నిర్వహిస్తున్నారు. ఆర్టీఏ ఆవరణలో ఏర్పాటు చేసిన శీతల జలయంత్రం కూడా నిరుపయోగం ఉంటుంది. కార్యాల యం ఆవరణలో మూత్రశాలలు లేక అక్కడికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళల పరిస్థితి చెప్పనవస రంలేదు. చోదక పరీక్ష కోసం సిద్ధం చేసిన ట్రాక్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి ట్రాక్ పైనే తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారు. దీనిపై పూర్తి స్థాయిలో పరీక్షించడం ఎలా సాధ్యమవుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. శాశ్వతంగా ఏర్పాటు చేసే ట్రాకు సంబంధించి కొంతవరకు నిధులు అవసరమవుతాయి. దీన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. కార్యాల య ఆవరణలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశాం. శౌచాలయాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

## పోషక బియ్యం పంపిణీతో.. అక్రమాలకు అడ్డుకట్ట పడేనా

ధరూరు:తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి పోషకాలు మిళితం చేసిన బలవర్ధక బియ్యం (ఫోర్టిఫైడ్) పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉత్తర్వులు రావటంతో ఉమ్మడి జిల్లాలో కోటా కింద బియ్యం సరఫరాకు పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేసుకుంటోంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 9,35,592 తెల్లరేషన్ కార్డులున్న లబ్ధిదారులకు ఈ బియ్యం అందనున్నాయి. మార్చి నెలలో పంపిణీ చేయగా రేషన్ డీలర్ల వద్ద మిగిలిన బియ్యం వెనక్కి రప్పించాలని కమిషనర్ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. వాటిని రేషన్ డీలర్లు పౌరసరఫరాల శాఖకు తిప్పి పంపాల్సి ఉంటుంది. అధికారులతో ఒప్పందం : గతంలో చౌకదుకాణాల నుంచి బియ్యం పొందిన లబ్ధిదారుల్లో చాలా మంది వాటిని వ్యాపారులకు విక్రయించేవారు. కొన్నిచోట్ల లబ్ధిదారు వేలిముద్ర నమోదు చేసి రాగానే డీలర్లు బయటికి తరలించిన సందర్భాలున్నాయి. కొంతమంది మిల్లర్లకు, ఏజెంట్లకు బియ్యం అక్రమ రవాణా దందాగా మారింది. పలు మార్లు పట్టుబడినా, కేసులు నమోదైనా అక్రమ వ్యాపారాన్ని వదలడం లేదు. ఎప్పటికప్పుడు పౌరసరఫరాల శాఖ అధికారులతో ఒప్పందం చేసుకుని దందా సాగిస్తున్నారు. ఈ క్రమంలో పోషకాలు మిళితమైన ఫోర్టిఫైడ్ బియ్యాన్ని లబ్ధిదారులు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే వారి కుటుంబాలకు పూర్తి స్థాయిలో పోషకాలతో కూడిన ఆహార భద్రత లభించే అవకాశం ఉంటుంది. దీంతో పాటు అక్రమ దందాకు అడ్డుకట్ట వేయవచ్చు.

# అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 20(తీన్మార్ న్యూస్): వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్ట భద్రుల నియోజకవర్గంకు జరుగు ఉప ఎన్నిక లో అర్హులైన పట్ట భద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచించారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్ట భద్రుల నియోజక వర్గం కు సంబందించి ఓటర్ జాబితా తాజాగా రూపొందించడం జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికలలో ఓటర్ గా నమోదైన వారు కూడా కొత్త గా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

01-11-2023 కంటే (3) సంవత్సరాలకు ముందు అంటే 1.11.2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత చెందినవారు ఓటర్ గా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. లోకల్ ప్రాంతంలో నివాసితులై ఉండాలన్నారు. పట్టభద్రుల నియోజకవర్గంకు సంబందించి దరఖాస్తులను ఆర్డీఓ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం లలో స్వయంగా గాని లేదా %ఎవశీవశ్రీఖఅస్త్రుఖ.అఱఎ.ఱఅ% అనే వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ దరఖాస్తులను ఫిబ్రవరి 6వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు, ఫిబ్రవరి 24వ తేదీ నాడు ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురించ నున్నట్లు తెలిపారు అదేవిధంగా, ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉన్నట్లయితే ఫిబ్రవరి 24వ తేదీ నుండి మార్చి 14వ తేదీ వరకు స్వీకరించ నున్నట్లు, మార్చి 29 వరకు పరిశీలించి, ఏప్రిల్ 4వ తేదీన తుది జాబితా ప్రచురించ నున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 12832 ధరకాస్తులు వచ్చినట్లు ఆమె వివరించారు. మొత్తం గ్రాడ్యుయేట్ నియోజకవర్గం అన్ని జిల్లాలు కలిపి 77579 ధరకాస్తు లు వచ్చినట్లు తెలిపారు. ప్రత్యేక ఓటర్ జాబితా ఓటర్ సవరణ 2024 లో భాగంగా పార్లమెంట్ కు జరుగనున్న సాధారణ ఎన్నికలలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు 18 సంవత్సరాలు నిండిన వారు జనవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈనెల 20, 21వ తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో జిల్లా వ్యాప్తంగా స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు, పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓ లు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 8వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అదికారి మోతి లాల్, సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి, ఎలక్షన్స్ డిటి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# పసి బాలుడి వైద్యానికి తస్లీమా చేయూత



గోవిందరావుపేట, జనవరి 20 (తీన్మార్ న్యూస్): ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పసి బాలుడి వైద్యానికి చేయూతనందించిన మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ దాతృత్వం చాటుకున్నారు. ఇటీవలే పలు పత్రికలలో వచ్చిన దాతలు ఆదుకోండి ప్లీజ్ అనే శీర్షికకు స్పందించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పసి బాలుడి వైద్యానికి 10 వేల రూపాయలు సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వరాలలోకి వెళితే ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన వెల్పుగొండ నాగరాజు - మౌనిక దంపతుల కుమారుడు లక్ష్మణ్ ఆడుకుంటూ క్రింద పడటంతో తలకు తీవ్ర గాయమైంది, మెదడులో రక్తం గడ్డ కట్టిందని ఆపరేషన్ చేయాలని వైద్యులు చెప్పారు. శనివారం హన్మకొండలోని డాల్ఫిన్ ఆస్పత్రికి వెళ్ళిన తస్లీమా, బాబు తల్లిదండ్రులను ఓదార్చి, బాబు ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులతో మాట్లాడి, మంచి వైద్యం అందించాలని కోరారు. బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం అతడి తల్లిదండ్రులకు 10 వేలరూపాయలు సాయం అందించితస్లీమా దాతృత్వం చాటుకు న్నారు.

# ఆసర స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో

## గురుకుల పుస్తకాలు పంపిణీ

**- సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ**

రామన్నపేట, జనవరి 20తీన్మార్ న్యూస్): మండలం కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే విద్యాసంవత్సరంలో ఐదో తరగతి గురుకుల పాఠశాలలో చేరేందుకు ఫిబ్రవరి 11న నిర్వహించే గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సన్నద్ధమయ్యేందుకు గాను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ కొనుగోలు చేసిన గురుకుల స్టడీ మెటీరియల్స్ ను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు గురుకుల విద్య వరమని, ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్టడీ మెటీరియల్స్ ను ఉపయోగించి గురుకులాల్లో సీటు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు డు పెద్దిరెడ్డి శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు జి. అండమ్మ, పి. భార్గవి, సంస్థ సభ్యులు గిరిబాబు, ఏల్లాచారి, శివసాయి, లింగస్వామి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రైవేటు కళాశాలల యాజమాన్య సంఘం

## ప్రధాన కార్యదర్శిగా మధిర మల్లేశం



భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 20(తీన్మార్ న్యూస్): భువనగిరి పట్టణానికి చెందిన శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశంను నల్లగొండ లొ జరిగిన ఉమ్మడి జిల్లా కార్యవర్గ సమావేశంలో తెలంగాణ ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యం సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేటు కళాశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని, సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం పోరాటం చేసి ప్రభుత్వం నుండి వచ్చే నిధులను వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. వారిని పలువురు ప్రవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యలు మరియు విద్యార్థి సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# రెస్క్యూ టీమ్ ఆకస్మిక తనిఖీలు






ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 20(తీన్మార్ న్యూస్): నెహ్రూ కేంద్ర ఆధ్వర్యంలో ప్రజ్వల యువజన సంఘం, చైల్డ్ లైన్, కార్మిక శాఖ, పోలీస్ శాఖ వారు నేషనల్ యూత్ వీక్ లో భాగంగా వీరందరు కలిసి సంయుక్తంగా బాల కార్మికులు, స్కూల్ చైల్డ్ డ్రాపోర్ట్స్, నిర్మూలన కోసం ముదిగొండ మరియు కొండపల్లి లో రెండు రోజులు రెస్క్యూ చేసి నలుగురు పిల్లలను బాల కార్మికులను రెస్క్యూ చేసి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి స్కూల్లో జాయిన్ చేపించమని అవగాహన కల్పించి ఈ నలుగురు పిల్లలు బాల కార్మికుల గుర్తించి కేసు నమోదు చేసి వారిని సిడబ్ల్యూసీ ముందు ప్రవేశపెట్టి జడ్జి సమక్షంలో వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, కార్మిక శాఖ అధికారి వెంగమాంబ, ఎస్ఐ ఎండీ. యాకోబ్, ఆంటీ హ్యూమన్ డ్రాఫ్కింగ్ కానిస్టేబుల్ నరసింహారావు, కేస్ వర్కర్ ఇంద్రసేన రాజు, కానిస్టేబుల్ చిన్న, తదితరులు పాల్గొన్నారు.



# కురుమ సంఘం ఆధ్వర్యంలో

# బీర్ల ఆయిలయ్యకు ఘన సన్మానం



భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 20(తీన్మార్ న్యూస్): భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి లింగ బసవ పంక్షన్ హాల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్యకు కురుమ సంఘ డోలు దెబ్బ కళాకారులు, బోనాలతో మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో బీర్ల ఆయిలయ్యకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిలయ్య మాట్లాడుతూ ఇంత భారీ మెజార్టీతో నన్ను ఆశీర్వదించిన కురుమ కులస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కురుమలు చదువుతో పాటు మంచి ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆకాంక్షించారు. కురుమ సంఘ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించిన కురుమ నాయకులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంచే కురుమలకు రావలసిన సంక్షేమ పథకాలను అందరికీ అందేలా కృషి చేస్తానని , కురుమలకు రావలసిన వృద్ధాప్య పెన్షన్ కోరకు ప్రభుత్వంచే మాట్లాడి అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. అలాగే కురుమ కులంలో ఉన్న డోలు దెబ్బ కళాకారులకు వ్యక్తిగత పెన్షన్లు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం కురుమలకు అన్యాయం చేసిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కురుమలను ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పిటిసిలు బీరు మల్లయ్య, తోటకూర అనురాధ, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు క్యామ మల్లేశం, ఉపాధ్యక్షులు జూకంటి రవీందర్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గవ్వల నర్సింహులు, ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్, రాష్ట్ర కార్యదర్శి డోకె బాలక్రిష్ణ, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జాన సత్యనారాయణ, పెరపు రాములు, బండి వెంకటేష్, జిల్లా గౌరవ సలహాదారుడు మోటె బుచ్చయ్య, జిల్లా కోశాధికారి చిన్నం బాలరాజు, సహయ కార్యదర్శి ఒగ్గు మల్లేశం, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల కురుమ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్ర టాలెంట్ టెస్ట్ లో కుర్రారం

## పాఠశాలకు ప్రథమ బహుమతి





రాజాపేట, జనవరి 20(తీన్మార్ న్యూస్): గణిత శాస్త్ర టాలెంట్ టెస్ట్ లో మండలంలోని కుర్రారం పాఠశాలకు ప్రథమ బహుమతి లభించింది. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత శాస్త్ర టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కుర్రారం ఉన్నత పాఠశాలకు చెందిన మాచర్ల వెంకటేశం కుమార్తె భవ్య తన ప్రతిభను కనబరిచి మొదటి బహుమతి సాధించింది. ఈ బహుమతిని నోడల్ ఆఫీసర్ బూరుగు మహేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. పరమేశ్వర్ ఉపాధ్యాయులు బి. కరుణ రాజు,లక్ష్మి సామ్రాజ్యం, సుజాత కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మైనారిటీ గురుకుల విద్యాసంస్థ లలో

## ప్రవేశాల కోసం ఆహ్వానం

**- మైనారిటీ కమీషనర్ తారీక్**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 20(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎద్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యములో నిర్వహించబడుచున్న గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల నందు 2024-25 విద్యా సంవత్సరమునకు గాను ప్రవేశాల కొరకు ఆన్ లైన్ దరఖాస్తులను తేది. 18.01.2024 తేది నుండి ప్రారంభించనైనది. నల్లగొండ జిల్లాను యూనిట్ గా తీసుకోని ప్రవేశముల కొరకు పరీక్షా నిర్వహించి మెరిట్ జాబితా ప్రకారం ప్రవేశములు కల్పించబడును. మైనారిటీ గురుకుల పాఠశాలల నందు 5 వ తరగతిలో కొత్త సీట్ల కొరకు 6 వ,7 వ,8 వ తరగతులలో(కేవలము మైనారిటీ) ఖాళీగా ఉన్నసీట్లలో ప్రవేశముల కొరకు దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ. 06.02.2024మరియు నల్గొండ జిల్లా లోని (బాలికలు మరియు బాలురు) మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలల నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం యందు కొత్త సీట్ల కొరకు దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ. 06.02.2024 గా ప్రభుత్వం నిర్ణయించింది ఆసక్తిగల విద్యార్ధినీ విద్యార్డులు ఆన్ లైన్ (అంతర్జాలము) www.tmreistelangana.cgg.gov.in ద్వారా లేదా TMREIS మొబైల్ యఫ్ గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోబడును విట్టి నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుంది. కావున మైనారిటీస్ విద్యార్ధినీ విద్యార్డులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి శటి.విజేందర్ రెడ్డి కోరారు. మరిన్ని వివరముల కొరకు మీ దగ్గరలోని మీ సేవ సెంటర్ లో, మైనారిటీస్ గురుకుల పాఠశాలలో / జూనియర్ కళాశాలలో, రీజినల్ లెవల్ కొ ఆర్డినటర్ కార్యాలయం నందు సంప్రదించ గలరు.

ప్రిన్సిపాల్ మొబైల్ నెంబర్ నల్లగొండ(బాలురు) - 9490895916, దేవరకొండ (బాలురు) -7331170859 , నల్లగొండ జూనియర్ కాలేజీ (బాలురు) -9959709588, అనుముల (బాలురు) -8184996782 , అనుముల జూనియర్ కాలేజీ (బాలురు)- 9985808900, నల్లగొండ(బాలికలు)- 7799240122 , మిర్యాలగూడ (బాలికలు) - 9703237853, నకిరేకల్ (బాలికలు) - 7995057939, నకిరేకల్ జూనియర్ కాలేజీ (బాలికలు) - 7207998960 వారిని సంప్రదించగలరని కోరారు.

# ప్రజాసాక్షి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై నాగరాజు




భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 20(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు (యం) మండల కేంద్రంలో శనివారం ప్రజాసాక్షి 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను స్థానిక ఎస్ ఐ నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి మీడియా అని,నేటి సమాజంలో పత్రిక పాత్ర కీలకమైందని, ప్రజలను చైతన్యవంతం చేసి, సమస్యలను వెలికి తీసి, వాటిని పరిష్కారం చూపే దిశగా ప్రజా సాక్షి తెలుగు దినపత్రిక ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రజా సాక్షి యాజమాన్యానికి,పత్రిక మిత్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యాకూబ్ ఖాన్, మహిళా కానిస్టేబుల్ గాయత్రి, ఆంజనేయులు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యంగా ఉంటే రాజ్యాధికారం సాధ్యమవుతుంది

**– విప్ బీర్ల ఐలయ్య**





భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 20(తీన్మార్ న్యూస్): రాయగిరిలోని లింగా బసవ గార్డెన్స్ లో శనివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని కురుమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గొల్ల కురుమలంతా బీర్ల ఐలయ్య ని డప్పు, డోళ్ల కోలాటాల మధ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గొల్ల కురుమలంతా ఏకం కావాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకు అథితంగా మన గొల్ల కురుమ బిడ్డలను గెలిపించుకోవలని కోరారు. మనమంతా ఐకమత్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమైవుతుందన్నారు. గొల్ల కురుమ బిడ్డలంతా చదువుకోవాలన్నారు. చదువు ఉంటేనే అటు వ్యాపారంలోగాని, రాజకీయరంగంలో గాని, ఇతర రంగాల్లో ముందుఉండటానికి కారణమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గొల్ల కురుమ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట లో ఘోర రోడ్డు ప్రమాదం








**– వ్యక్తికి తీవ్ర గ్రామాలు**

**– మెరుగైన చికిత్స కోసం నల్లగొండ అసుపత్తికి తరలింపు**

రామన్నపేట, జనవరి 20(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైనాయి. వివరాల్లోకి వెళ్లితే నల్లగొండ జిల్లా, నిడుమనూరు మండలం, రాజన్నగూడెం గ్రామానికి చెందిన పరమేశ్ తండ్రి రామయ్య అనే వ్యక్తి భువనగిరి నుండి నల్లగొండ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం టీస్ 05ఈజెడ్ 5081 నెంబర్ బైక్ పై వెళ్తుండగా హెచ్ ఆర్ 66 సి 7877 నెంబర్ గల కంటైనర్ లారీ రామన్నపేట మండల కేంద్రంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా డీ కొట్టడంతో బైక్ పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానిక ఏరియా ఆసుపత్రి కి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వనపర్తి కలెక్టరేట్ లో భూసేకరణ ఫైల్స్ మాయం

**– రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**– చేసిన జాయింట్ కలెక్టర్ అన్ని సోషల్ మీడియాలో వైరల్**

దేవరకద్ర ప్రతినిధి, జనవరి 20(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాకు సంబంధించిన భూ సేకరణ ఫైల్స్ మాయమయ్యాయి. ఇందుకు సంబంధించి ఫైల్స్ మాయం అయినట్లు జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) తిరుపతిరావు వనపర్తి రూరల్ పోలీస్






స్టేషన్ లో ఆరుగురు ఔట్సోర్సింగ్ సిబ్బందిపై ఫిర్యాదు చేసినట్లు రూరల్ ఎస్సై నాగన్న తెలిపారు. ఫైల్స్ కు సంబంధించిన పూర్తి సమాచారం కోసం జాయింట్ కలెక్టర్ తిరుపతి రావు ను ఫోన్ ద్వారా సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు

పూర్తి వివరాలతో మరో సంచికలో......

తీన్మార్ న్యూస్.... ప్రత్యేక కథనం

# శింగనమల చెరువు ఆయకట్టు ప్రశ్నార్థకం



శింగనమల: శింగనమల శ్రీరంగరాయని చెరువు ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారింది. పంటల సాగుకు సరిపడా నీరు లేకపోవడమే ఇందుకు కారణం. అయిదు వేల ఎకరాల ఆయకట్టుకు ప్రస్తుతం చెరువులో ఉన్న నీరు సరిపడదు. ఈనెల చివరిలోగా నారుమళ్లు తయారు చేసుకోవాలి. సమయం సమీపిస్తున్నా.. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ దిశగా తీసుకుంటున్న చర్యలు శూన్యం. ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. రైతులు మాత్రం వరి సాగు చేస్తామని స్పష్టం చేశారు. శింగనమల ఆయకట్టు రైతులకు ఇచ్చిన మాట మేరకు చెరువు స్థిరీకరణ(లోకలైజేషన్) చేశామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గత ఏడాది సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ప్రచారం ఆర్భాటంగా చేశారు. మరువ కొమ్మ వద్ద స్తూపం కూడా నిర్మిస్తున్నారు. చెరువుకు నీరు ఎందుకు తీసుకురాలేక పోతున్నారో తెలియడం లేదని రైతులు వాపోతున్నారు. రెండేళ్లుగా హంద్రీనీవా నుంచి ఒక టీఎంసీ నీరు ఏటా వస్తుందని చెప్పారు. గత ఏడాది అధిక వర్షాల వల్ల సాగునీటి అవసరం రాలేదు. ప్రస్తుతం చెరువులో ఉన్న నీరు పంటకు సరిపోదు. చెరువుకు రావాల్సిన ఒక టీఎంసీ నీరు వస్తే తప్ప పంటలు సాగు చేయలేని పరిస్థితి. ఆయకట్టు స్థిరీకరణ చేశామని చెబుతున్న వారు మాత్రం సాగునీరు ఈ ఏడాది రావని చెప్పారు. అంటే స్థిరీకరణ జరిగినట్టా? లేదా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ లబ్ధి కోసమే జీవోలు తెచ్చారని విమర్శిస్తున్నారు. ఖరీఫ్ సాగు పేరుతో చెరువులో ఉన్న నీటిని వృథాగా వదిలేశారు. ఆయకట్టు కింద ఉన్న అయిదు వేల ఎకరాల్లో కేవలం 500 ఎకరాలు మాత్రమే సాగు చేశారు. వీటి కోసం చెరువు మూడు తూములను మూడు నెలలపాటు ఎత్తి వేశారు. దాదాపు 40శాతం నీరు బయటికి వెళ్లిపోయాయి. పంట సాగు చేయని రైతులు నీటి వృథా మంచిది కాదని చెప్పినా ఎవరు వినలేదు. ప్రస్తుతం పంటల సాగుకు నీరు లేక అవస్థలు పడాల్సి వస్తోంది. ఆరుతడి పంటల సాగుకు రైతులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. వరి సాగు చేయాలనే దృఢ నిశ్చయంతో ఉన్నారు.

## రోడ్లపై వ్యాపారాలు..

# నిరుపయోగంగా దుకాణాలు




కరీంనగర్ :వీధివ్యాపారుల ఉపాధి మెరుగు పరిచేందుకు.. రోడ్లపై విక్రయాలు లేకుండా శాశ్వత పరిష్కారం చేసేందుకు వీలుగా కరీంనగర్లో పలు చోట్ల దుకాణ సముదాయాలు నిర్మించారు. వీటిని నిర్మించి నెలలు గడుస్తుండగా వ్యాపారులకు వాటిని అప్పగించడంలో ఆలస్యం జరుగుతోంది. ఈ నేపథ్యంలో అక్రమాలకు తావిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో వెండింగ్ జోన్ల ఏర్పాటులో భాగంగా కొత్తగా దుకాణాల సముదాయాలు నిర్మించారు. రోడ్ల మీద పార్కింగ్ చేసే స్థలాలు, నడకదారులు ఆక్రమణకు గురవుతుండటంతో వీటిని కట్టడి చేసేందుకు పక్కా స్థలాలు కేటాయించి అక్కడే వ్యాపారాలు చేసుకునేలా చర్యలు చేపట్టారు. ఎక్కడ పడితే అక్కడ ఫుట్పాత్పై వ్యాపారం చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. పండుగల సమయంలో అయితే ఆ దారుల గుండా వాహనాలు వెళ్లేందుకు సైతం వీల్లేకుండా మారుతోంది. దానిని నివారించి వీధివ్యాపారాన్ని పెంచేందుకు వీలుగా షెడ్ల నిర్మాణం చేపట్టారు. వెండింగ్ జోన్ల కేటాయింపు కోసం విధివిధానాలు ఖరారు చేయాల్సి ఉంటుంది. నగరపాలక సంస్థ నిబంధనల ప్రకారం నెలవారీ అద్దె వసూలు చేయనున్నారు. వీటిని ఏ ప్రాతిపదికన కేటాయించాలనే విషయంపై నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. వాస్తవంగా ఈ దుకాణాలన్నీ ఆ ప్రాంతంలోనే రోడ్లపై వ్యాపారం చేస్తున్న వారికే లాటరీ పద్ధతిలో కేటాయించడం లేదంటే అద్దె ప్రాతిపదికన బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉంటుంది. రహదారి ఆక్రమణల్లో నష్టపోయిన వారికి, రోడ్లపై జీవిస్తున్న వారిని గుర్తించి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సమాచారం. దుకాణాలు నిర్మించకముందు అక్కడే తాత్కాలికంగా గుడిసెలు వేసుకొని ఉండగా వారిని సైతం ఇందులో గుర్తించే అవకాశం ఉంది. ప్రభుత్వాసుపత్రి వెనకాల ఉన్న దుకాణాలను ఇప్పిస్తామని చెప్పి కొందరు దళారులు అందినంత దండుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒక్కో దుకాణానికి రూ.2 లక్షలకు పైగానే ఇవ్వాలని చెబుతూ పైరవీలు చేశారని బహిరంగంగానే విమర్శలు వ్యక్తమయ్యాయి. అంతేకాకుండా దుకాణాలు ఇప్పించాలని కొందరు ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో పనులన్నీ పూర్తయినప్పటికీ ఏవిధంగా వీటిని అప్పగించాలనే విషయంలో సందిగ్ధత నెలకొంది. ఇప్పటికైన అధికారులు, పాలకవర్గం స్పందించి నిజమైన లబ్ధిదారులకు అప్పగించాలని పలువురు కోరుతున్నారు. రూ.లక్షలు ఖర్చు చేసి షెడ్లు నిర్మించినా వీధివ్యాపారులు వాటిపై ఆసక్తి చూపడం లేదు. రెండు చోట్ల పక్కా దుకాణ సముదాయాలు నిర్మించడంతో అక్కడ డిమాండ్ ఏర్పడింది. సప్తగిరికాలనీలో 80మంది వ్యాపారులు కూర్చునే విధంగా అందుబాటులోకి రాగా చైతన్యపురిలో ఖాళీగానే ఉంటుంది. స్మార్ట్సిటీలో భాగంగా విద్యానగర్ శాతవాహన యూనివర్సిటీ రోడ్డులో 25మంది కోసం షెట్టర్లు నిర్మించారు. ప్రభుత్వాసుపత్రి వెనుకాల 126 మంది వ్యాపారుల కోసం అందుబాటులోకి తెచ్చారు. విద్యుత్తు సౌకర్యం కల్పించాల్సి ఉంది. మిగతా పనులన్నీ పూర్తి చేయగా ఎవరికీ అప్పగించకుండా అలాగే వదిలేశారు.

# ఆశల మార్గం.. అయ్యేనా సుగమం



పెద్దపల్లి :జిల్లాలో ప్రధాన మార్గాలతో పాటు అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. దారి పొడవునా అడుగు లోతు గుంతలతో రాకపోకలు కష్టంగా మారాయి. కల్వర్టులు, లోలెవల్ వంతెనలు శిథిలావస్థకు చేరాయి. మలుపుల వద్ద ప్రమాదాలు పొంచి ఉన్నాయి. రహదారుల అభివృద్ధికి నిధులు అందుబాటులో ఉన్నా పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు నేపథ్యంలో రెండు నెలలుగా నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించేందుకు ఇంజినీరింగ్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం రావడంతో ఏళ్ల తరబడి ప్రతిపాదనలకే పరిమితమైన నిధుల మంజూరుపై ఆశలు చిగురిస్తున్నాయి. పెద్దపల్లి నుంచి జూలపల్లికి వెళ్లే రహదారి ఇది. దాదాపు పది కి.మీ.ల వరకు గుంతలు పడ్డాయి. పాడయిన రహదారికి మరమ్మతు లేకపోవడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. రెండు వరుసల రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితమైంది. జిల్లాలో ఆర్అండ్బీ, పంచాయతీరాజ్ శాఖల పరిధిలోని పలు మార్గాల్లో రహదారులపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. జిల్లా, డివిజన్, మండలకేంద్రాల నుంచి అనుసంధాన రోడ్లు పాడయ్యాయి. తారు లేచిపోవడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. మంథని, ముత్తారం, కాల్వశ్రీరాంపూర్, ఓదెల, అంతర్గాం, పాలకుర్తి మండలాల పరిధిలో రహదారుల మరమ్మతుపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. చాలా చోట్ల మానేరు ఇసుక క్వారీల నిర్వహణతో రోడ్లు దెబ్బతింటున్నాయి. రహదారులు, కల్వర్టుల నిర్మాణంలో ప్రజాప్రతినిధుల జోక్యం ప్రజలకు శాపంగా మారింది. తమ గ్రామాలకే నిధులు మంజూరు చేయాలంటూ మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలపై నాయకులు ఒత్తిడి తీసుకురావడంతో ప్రాధాన్య పనులపై వివక్ష చూపారు. ముఖ్యమైన పనులను పక్కనబెట్టిన ఇంజినీరింగ్ అధికారులు రాజకీయ పలుకుబడికి తలొగ్గి ప్రతిపాదనలు రూపొందించారనే ఆరోపణలున్నాయి. కొత్త ప్రభుత్వం రావడంతో జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించారు. సంబంధిత ఇంజినీరింగ్ అధికారుల నుంచి ప్రాథమికంగా నివేదికలు తెప్పించుకుంటున్నారు.

# మొక్కుబడిగా సింగరేణి క్యాంటీన్ల నిర్వహణ




గోదావరిఖని:సింగరేణి బొగ్గు గనుల్లో కార్మికులకు కనీస మౌలిక వసతులు కరవయ్యాయి. గనుల్లోని క్యాంటీన్లలో కార్మికులకు చాలా కాలంగా ఒకే మాదిరి అల్పాహారం సరఫరా చేస్తున్నారు. అది కూడా ఉదయం షిఫ్టు వాళ్లకు మాత్రమే అందజేస్తున్నారు. రెండో షిఫ్టు వాళ్లకు కేవలం టీ తప్ప ఏమీ ఉండటం లేదు. కొన్ని ఉపరితల గనుల్లో మాత్రమే మధ్యాహ్న భోజన సౌకర్యం ఉంది. గతంలో అన్ని గనుల్లో మధ్యాహ్న సమయంలో బూందీ, లడ్డూ ఉండేది. ప్రస్తుతం అవి కూడా ఇవ్వడం లేదు. సింగరేణి వ్యాప్తంగా భూగర్భ, ఉపరితల గనులపై ఉన్న క్యాంటీన్లలో పాత మెనూ ప్రకారమే అల్పాహారం తయారు చేస్తున్నారు. ఇడ్లీ, వడ, పూరి, ఉప్మా మాత్రమే లభిస్తుంది. దూర ప్రాంత ఉద్యోగులు, కార్మికుల కోసం క్యాంటీన్లలో భోజనం కూడా అందుబాటులో ఉంచాలని యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. రూ.1 ఏదైనా ఒక టిఫిన్ మాత్రమే కార్మికులకు సరఫరా చేస్తున్నారు. అల్పాహారం కోసం టోకెన్ తీసుకొని క్యూలో నిల్చోవాలి. ప్రతి గనిలోని క్యాంటీన్లో కార్మికుల తాకిడి ఎక్కువగానే ఉంటుంది. కార్మికుల సంఖ్యకు అనుగుణంగా అల్పాహారం తయారు చేయడం లేదని కార్మికులు వాపోతున్నారు. నాణ్యత కూడా అంతంత మాత్రంగానే వారు ఉంటుంది. కార్మికులకు మెరుగైన వసతులు కల్పించడానికి ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, జర్మనీ, చైనా తదితర దేశాల్లోని బొగ్గుగనులను గుర్తింపు సంఘాల ప్రతినిధులు, ఉన్నతాధికారులు సందర్శించారు. అక్కడి సౌకర్యాలను, భద్రత చర్యలను అధ్యయనం చేసి.. సింగరేణి గనుల్లో అమలు చేస్తామని మాట ఇచ్చిన ఇప్పటికి అమలుకు నోచుకోలేదు. ప్రస్తుతం గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా నాయకులు వీటిపై దృష్టి పెట్టాలని కార్మికులు కోరుతున్నారు. చాలా కాలంగా క్యాంటీన్లలో పాత మెనూ ప్రకారమే అల్పాహారం అందిస్తున్నారు. కార్మికులకు సరిపడా తయారు చేయడం లేదు. శుభ్రత పాటించకుండా మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. నాణ్యమైన ఆహారం తయారు చేయడంపై దృష్టి సారించాలి.

# బడి బయట బాలలు ఎందరు..?



కరీంనగర్ :బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లో చదువుకునేలా చేసేందుకు విద్యాశాఖ మరోసారి బడి బయట బాలలను గుర్తించేందుకు జిల్లా వ్యాప్తంగా సర్వే చేపడుతోంది. 6–19 ఏళ్లలోపు విద్యార్థులు పాఠశాలలకు రాకుండా పనులకు వెళ్లడం, బడులకు గైర్హాజరవడం, బుద్ధి మాంధ్యంగల ప్రత్యేక అవసరాల బాలలను గుర్తించేందుకు జిల్లా విద్యాశాఖ సర్వేను ప్రారంభించింది. మండలాల వారిగా క్షేత్రస్థాయిలో గుర్తించిన బాలలను విద్యాసంస్థల్లో చేర్పించాలన్నది విద్యాశాఖ లక్ష్యం. ప్రతియేటా ఇలాంటి సర్వేలు అధికారులు చేపట్టడం సర్వసాధారణం. బడులకు దూరంగా ఉంటున్న బాలలు, వలస కుటుంబాల వారి పిల్లలు యేటా వెలుగులోకి వస్తూనే ఉన్నారు. ప్రతిసారి విద్యాశాఖ చేపడుతున్న ఇలాంటి సర్వేలో వందల సంఖ్యలో బడి బయట గల బాలలు ఉంటున్నారు. బడిఈడు బాలలతో పాటు అర్ధాంతరంగా చదువులను మానేసిన వారిని గుర్తించేందుకు జిల్లా విద్యాశాఖ సోమవారం నుంచి మండల స్థాయిల్లో సీఆర్పీలచే సర్వే నిర్వహిస్తోంది. ఎంఈవోలు ఈసర్వేను పకడ్బందీగా నిర్వహించి వచ్చే నెల 10వ తేదీలోపు పూర్తి చేయాల్సి ఉంది. వచ్చే నెల 12న జిల్లా విద్యాశాఖ ఆయా వివరాలను రాష్ట్ర విద్యాశాఖకు పంపించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే జిల్లా విద్యాశాఖ అధికారులు సీఆర్పీలు, ఎంఈవోలు, ఐఆఆర్పీలు, ఇతర సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. దీంతో జిల్లాలో గత నాలుగు రోజులుగా మండల స్థాయిలో బడి బయట పిల్లలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. జిల్లా వ్యాప్తంగా సీఆర్పీలు మండలాల్లో గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి 6–19 ఏళ్లలోపు బాలల వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. విద్యార్థి పేరు, ఆధార్ వివరాలు, కుటుంబ సభ్యుల జీవనాధారం వంటి వివరాలను సేకరిస్తున్నారు. వలస కుటుంబాల నుంచి సైతం వివరాలను సేకరిస్తున్నారు. ప్రధానంగా పేదలు నివసించే ప్రాంతాలు, కార్మిక వాడలు, పరిశ్రమల ప్రాంతాలు, గ్రానైట్, ఇటుకబట్టీల ప్రాంతాల్లో ఈవివరాల సేకరణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. విద్యార్థులు బడులకు వెళ్లకపోవడానికి గల కారణాలను తెలుసుకుంటున్నారు.

# ఇష్టారీతిన మట్టి తవ్వకాలు



సిరిసిల్ల:అడ్డగోలు తవ్వకాలు, అక్రమార్కుల బరితెగింపుతో కొండలు కరిగిపోతున్నాయి. ఖబ్రస్థాన్, డంపింగ్ యార్డు ఇలా దేనినీ వదలడం లేదు. ఇంత జరుగుతున్నా ఇదేమిటని అడిగే పరిస్థితే కనిపించడం లేదు. నిబంధనలు పక్కన పెట్టి, ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. ఇదంతా కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలోనే జరుగుతున్నా పట్టించుకున్న నాథుడు కనిపించడం లేదు. సిరిసిల్ల పట్టణ శివారు రగుడులో కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోని గుట్టలను తొలచివేస్తున్నారు. దీనికి సమీపంలో సిరిసిల్ల పట్టణానికి చెందిన డంపింగ్‌యార్డు, వీధి కుక్కల సంరక్షణ కేంద్రం, ముస్లింల ఖబ్రస్థాన్ ఉంది. అయినా అక్రమార్కులకు అవేమీ పట్టడం లేదు. యంత్రాలతో గుట్టను గుల్ల చేస్తున్నారు. పగలు తవ్వకాలు జరుపుతుంటే స్థానికులు కొందరు అడ్డుకోవడంతో మిన్నకుండిపోయారు. ప్రస్తుతం ప్రభుత్వ సెలవు రోజులు, రాత్రిళ్లు తవ్వకాలు సాగిస్తున్నారు. పచ్చని కొండ ప్రాంతం నేడు రాళ్లతో గోతులమయమైంది. మట్టిని తరలించడానికి విధిగా రెవెన్యూ, గనులు, భూగర్భశాఖల అధికారుల అనుమతి అవసరం. జిల్లా వ్యాప్తంగా ఎక్కడా ప్రభుత్వం మట్టి క్వారీలకు అనుమతి ఇవ్వలేదు. ప్రభుత్వం అనుమతి లేకపోయినా, బహిరంగంగా తరలిస్తున్నారు. ప్రభుత్వ నిర్మాణాలకు, స్థానిక అవసరాలకు అధికారుల అనుమతితో వేబిల్లులు చెల్లిస్తే పర్వాలేదు. ఇక్కడ తవ్విన మట్టిని స్థిరాస్తి వ్యాపారులకు, స్థానిక అవసరాలకు లెక్కలు కట్టి విక్రయిస్తున్నారు. ఇదే అనుమతి తీసుకుని నిర్వహిస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది. సిరిసిల్ల-కరీంనగర్ ప్రధాన రహదారి సమీపంలో తవ్వుతున్న మట్టిని సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో స్థిరాస్తి వ్యాపారులు ఏర్పాటు చేసే వెంచర్లకు తరలిస్తున్నారు. కలెక్టరేట్‌కు కూతవేటు దూరం నుంచే మట్టిని తరలిస్తున్నా ఇప్పటికీ పురపాలక, రెవెన్యూ అధికారులు ఇక్కడికి వెళ్లి పరిశీలించిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వ పనులకైనా మట్టి తవ్వకాలకు అనుమతి తీసుకోవడం తప్పనిసరి. జిల్లా వ్యాప్తంగా మట్టి తవ్వకాలకు ఎక్కడా అనుమతి లేదు. రెవెన్యూ అధికారులు అనుమతి ఇస్తే పరిశీలించి వేబిల్లులు జారీ చేస్తాం. రగుడు సమీపంలోనూ మట్టి తవ్వకాలకు అనుమతి ఇవ్వలేదు.

# పులుపున్నా.. కాసుల పిలుపు లేకపాయె..!




నడిగూడెం:కిలో ధర రూ.15కు పడిపోవడంతో నిమ్మ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజు రోజుకు నిమ్మకాయలకు ధర పడిపోవడం, మరో వైపు కాయలు కోసేందుకు కూలీల కొరతతో నిమ్మ సాగు చేసిన రైతులు నిలువునా నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో మామిడి తర్వాత నిమ్మ తోటలు అధికంగా సాగులో ఉన్నాయి. జిల్లాలో అత్యధికంగా నడిగూడెం మండలంలోనే ఐదు వేల ఎకరాల పైచిలుకు నిమ్మ తోటలు సాగులో ఉన్నాయి. ఆరుగాలం కష్టించి పంట చేతికొచ్చిన సమయంలో మార్కెట్‌లో ధర లేకపోవడంతో కొందరు రైతులు చెట్ల నుంచి కాయలు కోయక తోటలోనే నేల రాలిపోతున్నాయి. తోటలో నిమ్మకాయలు కోసి, మార్కెట్‌కు చేర్చేందుకయ్యే ఖర్చుల వరకు కూడా నిమ్మకాయలు విక్రయిస్తే రావడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు. ఈ నెల మొదటి వారం వరకు కిలో రూ.30 పలికిన నిమ్మకాయల ధర గత వారం రోజుల నుంచి తగ్గుతూ వస్తున్నాయన్నారు. పది రోజుల వ్యవధిలోనే ధర సగానికి పడిపోవడంతో కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రాని పరిస్థితులు నెలకొన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నడిగూడెం పరిసర ప్రాంతాల్లో మార్కెటింగ్ అవకాశం లేకపోవడంతో విజయవాడ, హైదరాబాద్, నకిరేకల్ ప్రాంతాలకు నిమ్మకాయలను తరలించడం వల్ల రవాణా ఛార్జీలు, కమీషన్ ఖర్చులు అదనంగా అవుతున్నాయని రైతులు వాపోతున్నారు. చెట్లపై కాయలు గుత్తులుగా ఉన్నప్పటికీ కోసేందుకు కూలీలు అందుబాటులో లేకపోవడం, గిట్టుబాటు ధర రాకపోవడంతో రెండు విధాలా నష్టపోవాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. తుపాను ప్రభావం కారణంగా నిమ్మ ధర సగానికి పడిపోయిందని మార్కెట్ విశ్లేషకులు అంటున్నారు. దీనికి తోడు చలివాతావరణంతో నిమ్మ కాయలకు డిమాండ్ తగ్గడం కూడా కారణంగా పేర్కొంటున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులతో ఏటా పండ్ల తోటల రైతులు నష్టపోతున్నారు. మార్కెట్‌లో గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జిల్లాలో నిమ్మ తోటల సాగు అధికంగా ఉన్నందున మార్కెట్‌లో ధర లేని సమయంలో నిమ్మ కాయలను నిల్వ చేసేందుకు శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయాలి. స్థానికంగా మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ఈ ప్రాంతంలో నిమ్మ ఆధారిత పరిశ్రమ ఏర్పాటుపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాలి. గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి.

# నిబంధనలకు నీళ్లు.. అక్రమ నిర్మాణాలు



నిర్మల్ :జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతోంది. పల్లె ప్రజలు పట్నం'దారి' పట్టడంతో ఇళ్ల నిర్మాణాలు జోరందుకున్నాయి. భవన నిర్మాణ అనుమతి విషయంలో ప్ర భుత్వం టీఎస్-బీపాస్ అమలులోకి తీసుకొచ్చినా.. అందుకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి. ఫిర్యాదులు వచ్చిన వాటిపై దృష్టి సారిస్తున్న 'పుర' అధికారులు మిగతా వాటిని పట్టించుకోవడం లేదు. ఇళ్ల అనుమతుల పరిశీలనకు వెళ్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు ఉండటంతో ఈ అనుమతి లేని నిర్మాణాలు జోరందుకున్నాయి. ఇంటి నిర్మాణ అనుమతుల నిబంధనలు కఠినతరం చేయ డంతో కొంతమంది అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నట్లు స్పష్టమవుతోంది. నిర్మాణ అనుమతులు ఆన్‌లైన్ చేయడంతో చాలా మంది దరఖాస్తులు చేసుకునేందుకు ముందుకురావడం లేదు. ఆదర్శ నగర్, సోఫినగర్, రాంనగర్, అస్రానగర్, గాయత్రినగర్, ప్రియదర్శిని నగర్,శాస్త్రినగర్, విద్యానగర్, శాంతినగర్, తదితర ప్రాంతాల్లో నిబంధనలకు తూట్లు పొడుస్తూ అడ్డగోలు నిర్మాణాలు చేస్తున్నారు. పట్టణ ప్రణాళికకు విరుద్ధంగా నిర్మిస్తున్నా అధికారులు చూస్తూ ఉ ండిపోవడం గమనార్హం. నిబంధనల ప్రకారం వందగజాల స్థలంలో నిర్మిస్తే పదిశాతం స్థలం మున్సి పాల్టీకి కేటాయించాలి. భవనాలకు సెట్‌బ్యాక్ ఎక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు. పట్టణాల్లో దుకాణ సముదాయాలన్నీ సెట్‌బ్యాక్ (ముందు కొంతస్థలం) లేకుండానే నిర్మిస్తున్నారు. భవనానికీ భవనానికి మధ్య మీటరు నుంచి మీటరున్నర వరకు ఖాళీస్థలం వదలాల్సి ఉండగా ఎవరూ దీనిని పాటించడం లేదు. బహుళ అంతస్తుల విషయంలోనూ జిల్లా ఏర్పడకముందు కేవలం పదిలోపు ఉంటే ఇప్పుడు 50కి పైగా ఉన్నాయి. 'పుర' అధికారుల లెక్కల ప్రకారం 35 వాటికి అనుమతులు ఉండగా.. మిగతావి అను మతులకు దరఖాస్తులు చేసుకున్నవే అయినా వాటి నిర్మాణాలు జరిగా యి. భవనం చుట్టూ అగ్నిమాపక వాహనం వెళ్లడానికి వీలుగా వీటిని నిర్మించాల్సి ఉన్నా.. ఇక్కడున్న వాటిల్లో ఖాళీ స్థలం వదలకపోవడంతో అగ్నిమాపక వాహనం వెళ్లదు. చాలా ప్రాంతాల్లో నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్లకు వెళ్లే రహదారులపై ఒక ట్రాక్టరు వస్తే మరొకటి వెళ్లలేని పరిస్థితి. కొంతమంది స్థిరాస్తి వ్యాపారులు తప్పుడు ధ్రువపత్రాలతో అనుమతులు తెచ్చుకున్నా అడ్డుకోవాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు, 'పుర' అధికారులు పట్టించుకోవడంలేదు. పట్టణ శివారు ప్రాంతంలో అధికార పార్టీకి చెందిన ఓ నేత బహుళ అంతస్తుల నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా చేపడ్తున్న విషయం అధికారులకు తెలిసినా ఆ నిర్మాణం రాజకీయ నేతది కావడంతో మిన్నకుండిపోయారు. మంచిర్యాలరోడ్‌లో రెండు బహుళ అంతస్తుల నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా చేపట్టినట్లు అధికారులు గుర్తించినా వాటిపైతీసుకోలే దు. నాలుగు అంతస్తుల వరకు అనుమతులు పొంది వేశారు. ప్రియ దర్శినినగర్, ఈద్గాం, ఆదర్శనగర్, దివ్యనగర్, శాంతిన గర్, విద్యా నగర్, మంజులాపూర్, విజయనగర్ కాలనీ, తదితర ప్రాంతా ల్లోనూ అనుమతులుతీరు ఉంటే నిర్మాణాలు మరో తీరు చేపట్టారు. రెండతస్తుల నిర్మాణాలకు అనుమతులు తీసుకుని నాలుగైదు నిర్మించారు.

# గృహ నిర్మాణ శాఖకు పునరుజ్జీవం



మిర్యాలగూడ, :తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలనే సంకల్పంతో గృహనిర్మాణ శాఖను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించింది.దీంతో ఆ శాఖలో గతంలో పనిచేసిన ఉద్యోగులు, తాత్కాలిక సిబ్బందిలో ఆశలు చిగురిస్తున్నాయి. 2014లో తెలంగాణలో తెరాస(భారాస) ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఇందిరమ్మ ఇళ్లలో జరిగిన అక్రమాలపై సీఐడీ విచారణ జరిపించి గృహనిర్మాణ శాఖను ఎత్తివేశారు. దీంతో ఆ శాఖలో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగులను ఇతర 12 ప్రభుత్వ శాఖల్లో ఇంజినీరింగ్ విభాగాల్లో సర్దుబాటు చేయగా, తాత్కాలిక సిబ్బందిని విధుల నుంచి తొలగించారు. 2015లో తెలంగాణ ప్రభుత్వం రెండు పడకల ఇళ్ల పథకం ప్రారంభించటంతో పూర్తిగా గృహనిర్మాణ శాఖ ఇతర శాఖల్లో విలీనం చేశారు. 2018 తరువాత గృహ నిర్మాణ శాఖలో ఇంజినీర్లను రహదారులు భవనాల శాఖలోకి మార్పిడి చేశారు. ఉమ్మడి జిల్లాలో 59 మండలాల్లో గృహనిర్మాణ శాఖ ఏఈ కార్యాలయాలు ఉండగా, నియోజకవర్గానికి ఒకరు చొప్పున 12 మంది డీఈలు, 5 రెవెన్యూ డివిజన్‌లకు ఒకరు చొప్పున ఐదుగురు ఈఈలు, జిల్లా స్థాయిలో గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఉండేవారు. వీరితో పాటుగా ప్రధాన పట్టణాల్లో పట్టణ ఏఈలు సైతం మిర్యాలగూడ, భువనగిరి, నల్గొండ, సూర్యాపేట దేవరకొండలో ఉండేవి. మండలానికి నలుగురు చొప్పున వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు, కంప్యూటర్ సిబ్బంది విధులు నిర్వర్తించే వారు. వీరిలో తాత్కాలిక ప్రాతిపదికన నియమించిన వారిని విధుల నుంచి తొలగించారు. తక్కువ వ్యయంతో రెండు పడకల ఇళ్ల నిర్మాణం జరిపిస్తామని గృహనిర్మాణ శాఖ అధికారులు మిర్యాలగూడ పట్టణంలోని 'ఇందిరమ్మ కాలనీ'లో సుమారు రూ.2.20 లక్షల వ్యయంతో రెండు పడకల ఇంటిని 'మోడల్ హౌజ్'గా నిర్మించారు. ప్రస్తుతం ఈ భవనం ఖాళీగా ఉంది.ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల లేఅవుట్ల తరహాలో ప్రైవేటు వెంచర్లకు ధీటుగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించారు.హుజూర్‌నగర్‌లో రాష్ట్రంలోనే 'మోడల్ ప్రాజెక్టు' సుమారు రూ.130 కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల సముదాయాల నిర్మాణం ప్రారంభించి సుమారు రూ.65 కోట్లు వ్యయం చేసి నిర్మాణాలు జరిపారు. తెలంగాణ ఏర్పాటు తరువాత దీనికి నిధులు కేటాయించక పోగా నిర్మాణాలు నిలిచిపోయాయి. ప్రస్తుతం గృహనిర్మాణ శాఖ ఏర్పాటు చేసే సన్నాహాలు జరుగుతుండగా ఈ ప్రాజెక్టు సైతం తిరిగి ప్రారంభిస్తారని పేదలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# అలంకారప్రాయం.. కార్యాలయానికి తాళం..

## జిల్లాలో కానరాని తూనికలు, కొలతల అధికారుల తనిఖీలు



కాగజ్‌నగర్:జిల్లాలో తూనికలు- కొలతల (లీగల్ మెట్రాలజీ) కార్యాలయం అలంకారప్రాయంగా మారింది. అధికారులతో పాటు సిబ్బంది సైతం అందుబాటులో ఉండటం లేదు. దీంతో తనిఖీలు మాట పక్కనపెడితే వినియోగదారులు ఫిర్యాదు చేద్దామని వచ్చినా కార్యాలయం తలుపులు నిత్యం మూసివేసి ఉండటంతో అసంతృప్తితో వెనుతిరుగుతున్నారు. వినియోగదారులకు నాణ్యమైన సరకులు అందుతున్నాయా? లేదా అని పర్యవేక్షించడం.. తూనికలు, కొలతల్లో జరిగే మోసాలపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయడం, నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయడం జిల్లా లీగల్ మెట్రాలజీ (తూనికలు-కొలతల) కార్యాలయం విధులు. ఎల్లప్పుడు ప్రజల్లో ఉ ండాల్సిన అధికారులు కనీసం కార్యాలయంలో కూడా అందుబాటులో ఉండటం లేదు. దీంతో వ్యాపారుల మోసాలకు అడ్డూఅదుపు ఉండటం లేదు. తూనికలు కొలతల కార్యాలయం ఎప్పుడు తెరుస్తారో? ఎప్పుడు మూస్తారో ఎవరికీ తెలియదు. అటెండరు, వాచ్‌మెన్, కార్యాలయం ఉ ద్యోగితోపాటు, వరంగల్‌కు చెందిన తూనికలు కొలతల ఇన్‌స్పెక్టర్ ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు. ఇన్‌ఛార్జి అధికారి నెలలో రెండుసార్లు వచ్చి పోతున్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపం వల్ల ఉద్యోగులు సైతం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కనీసం పని వేళల్లో సైతం కార్యాలయం తలుపులు తీయడం లేదు. జిల్లాలోని 15 మండలాలు, కాగజ్‌నగర్ పురపాలిక ఉంది. జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌తోపాటు, సింగరేణి ఏరియాలోని రెబ్బెన, గోలేటి ఏరియాల్లో వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఎక్కువగా ఉన్నాయి. హోటళ్లు, కిరాణా దుకాణాలు, షాపింగ్ మాల్స్, పెట్రోల్ పంపులు, వాహన షోరూంలకు కొదువలేదు. తనిఖీలు లేకపోవడంతో వ్యాపారులు నాసిరకం పరికరాలు, తూకంలో మోసాలకు పాల్పడుతున్నారు. దీంతో వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, సిర్పూర్(టి), రెబ్బెన తదితర ప్రాంతాల్లోని బంకుల్లో పెట్రోలుకు బదులు నీళ్లు పోశారంటూ గతంలో పలువురు వినియోగదారులు ఆందోళన చేపట్టారు. కొన్నిచోట్ల పెట్రోల్ తక్కువగా పోస్తూ మోసగిస్తున్నారని, కనీస సౌకర్యాలు కల్పించడం లేదనే ఆరోపణలున్నాయి. అయినా తనిఖీలు చేపట్టిన దాఖలాలు లేవు. కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి కార్యాలయం పాత తహసీల్దార్ కార్యాలయం పై అంతస్తులో కొనసాగుతోంది. కేవలం బోర్డు ఏర్పాటు చేయగా, ఆ కార్యాలయం పని వేళలు.. అధికారుల చరవాణి నెంబర్లు, ఇతర వివరాలేవీ స.హ.చట్టం బోర్డు కార్యాలయంపై ఏర్పాటు చేయలేదు. దీంతో వినియోగదారులు ఫిర్యాదు నిమిత్తం వస్తే.. కార్యాలయం మూసి ఉ ండటం.. సంబంధిత అధికారుల చరవాణుల నెంబర్లు కూడా అందుబాటులో లేకపోవడంతో ఏమీ చేయలేకపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కార్యాలయాన్ని తెరిచి, పనివేళలు, అధికారుల చరవాణి నెంబర్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లావాసులు కోరుతున్నారు.

# మరమ్మతులతోనే చివరికి నీరు



సారంగాపూర్:చివరి తడులు చివరి గ్రామాల వరకు నీరు చేరకపోవడంతో చేతికందే సమయంలో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రధాన కాలువలతోపాటు ఉప కాలువల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. సారంగాపూర్ మండలంలోని 12ఎల్‌కు రెండు ప్రాంతాల్లో, 1ఆర్ మూడు ప్రాంతాల్లో, బీర్‌పూర్ మండలంలోని చర్లపల్లి, ఆర్‌వీ మెయిన్ కాలువలు పలు ప్రాంతాల్లో కూలిపోయాయి. అంతేకాకుండా కాలువలు పూర్తిగా పూడికతో నిండిపోవడమే కాకుండా అనేక ప్రాంతాల్లో సిమెంట్ లైనింగ్‌తోపాటు కాలువలు కూలిపోయినప్పటికీ మరమ్మతు చేపట్టడంలేదు. అలాగే ప్రతి తూము వద్ద గతంలో షట్టర్లు ఉంటుండగా ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. దాదాపు అన్ని తూములకు షట్టర్లు లేకుండా పోయాయి. దీనివల్ల యాసంగి పంట సాగు సమయంలో పైప్రాంతంలో నీరు వృథాగా పోతుండగా కింది ఆయకట్టు రైతులకు నీరందడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం యాసంగి పంటలకు సాగునీటి విడుదల ప్రారంభం కాకపోవడంతో కాలువల్లోని పూడిక మట్టి, పిచ్చిమొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా తొలగిస్తే చివరి వరకు నీరు చేరుకునే అవకాశముంది. గతంలో ఏటా ఉపాధి కూలీల ద్వారా పూడికమట్టిని తొలగిస్తే కొంత రైతులకు ఉపశమనం కలగడమే కాకుండా కూలీలకు ఉపాధి లభించేది. వర్షాకాలంలో పలు ప్రాంతాల్లో కాలువలకు గండ్లు పడడంతో అలాగే ఉండిపోయాయి. వర్షాకాలం పంటకు రైతులకు నీరు ఎక్కువగా అవసరం లేకపోవడంతో ఇబ్బంది తలెత్తలేదు. యాసంగి పంట కాలం ప్రారంభమైనందున ముందస్తుగానే పనులు చేపట్టినట్లయితే చివరి గ్రామాలకు నీరందే అవకాశముంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. బీర్‌పూర్ రోళ్లవాగు ప్రాజెక్టు ఆధునికీకరణలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన తూముకు షట్టరు బిగించినప్పుడే పూర్తి స్థాయిలో నీటినిలువ సామర్థ్యం వీలవుతుంది. గతంలో 0.25 టీఎంసీ నింపేందుకు ఉన్న డీ-53ప్రధాన కాలువ నుంచి 12ఎల్ ద్వారా 250 క్యూసెక్కుల నీటిని తీసుకెళ్లి నింపే అవకాశముంది. ప్రస్తుతం నీటి నిలువ సామర్థ్యం పెరగడంతో గతంలో ఉన్న కాలువ ద్వారా నీటిని నింపడం ఇబ్బందిగా మారింది. అంతేకాకుండా ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి వారబందీ పద్ధతిలో నీటిని విడుదల చేస్తుండడంతో రోళ్లవాగు ప్రాజెక్టులోకి నీటిని నింపడం అధికారులకు తలనొప్పిగా మారుతుంది. 12ఎల్ కాలువపై సారంగాపూర్ మండలం పరిధిలోని 1ఆర్ కాలువ ద్వారా రేచపల్లి, సారంగాపూర్, బట్టపల్లి, పోతారం గ్రామాల రైతులకు సాగు నీరు అందించాల్సి ఉంటుంది. దీనివల్ల వారం రోజుల్లో రోళ్లవాగు ప్రాజెక్టు కనీస నీటినిలువ సామర్థ్యం చేరుకోవడంలేదు. అంతేకాకుండా ప్రాజెక్టు పై ప్రాంతంలో నిర్మించిన చర్లపల్లి బుగ్గ చెరువు తూము నుంచి నీరు వెళ్లేందుకు కనీస నిలువ సామర్థ్యం ఉన్నప్పుడే వీలవుతుంది. అయితే షట్టరు బిగించకపోవడంతో రైతులకు నీరు చేరుకోవడం ఇబ్బందిగా మారనుంది. అధికారులు చివరి ఆయకట్టు రైతులకు నీరు చేరేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిన అవసరముంది.

# ఆశజనకంగా కంది సాగు



కోదాడ:కంది పంట కూడా మరో నెలలో చేతికి రానుంది. ఈ ఏడాది కంది పంట ఆశాజనకంగా ఉండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కంది పంట పూత, పిందె దశలో ఉంది. ఇప్పటి నుంచి సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉ ందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. కంది సాగుకు అనువుగా వర్షాలు ఉండటంతో పంట ఏపుగా పెరిగింది. మిగతా పంటలతో పోల్చుకుంటే కంది సాగుకు పెట్టుబడి తక్కువగా ఉంటుంది. దీంతో రైతుకు ఈ పంట ద్వారా అధిక లాభం వచ్చే అవకాశం ఉంది. కంది వర్షాధార పంట కావడం, తెగుళ్లు ఎక్కువగా సోకకపోవడం, చేను ఎత్తుగా ఉండటంతో గడ్డి సమస్య ఉండకపోవడంతో రైతుకు అదనపు పెట్టుబడి బాధ తప్పుతుంది. పప్పు దినుసులకు మార్కెట్లో గిరాకీ ఉ ండటం, కందులకు గతంతో పోల్చుకుంటే క్వింటా ధర రూ.10 వేల వరకు పలుకుతోంది. ఎకరానికి సుమారు అయిదు క్వింటాళ్లకు పైగా దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గతేడాదితో పోల్చుకుంటే ఈసారి కంది సాగు తగ్గింది. వరివైపు ఎక్కువ మంది రైతులు మొగ్గు చూపుతుండటంతో ఈ పంట సాగు తగ్గింది. ఈ ఏడాది మూడెకరాల్లో కంది సాగు చేశాను.

# చిరు వ్యాపారం.. స్వయం ఉపాధికి మార్గం



సిరిసిల్ల :సిరిసిల్లలోని మహిళా సంఘాల సభ్యులు చిరు వ్యాపారాలు చేస్తూ స్వయం ఉపాధి పొందుతున్నారు. బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాలు పొంది సకాలంలో వాటిని తిరిగి చెల్లిస్తున్నారు. వ్యాపారం ద్వారా వచ్చే ఆదాయంతో తమ కాళ్లపై తాము నిలబడుతూ కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. కిరాణా, బ్యాంగిల్ స్టోర్, మ్యాచింగ్ సెంటర్లే కాకుండా పచ్చళ్ల వ్యాపారం చేస్తూ ఆదాయం పొందుతున్నారు. కుటుంబ పోషణలో భాగమవుతూనే ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.నేను మూడు సంవత్సరాల క్రితం రూ.లక్ష రుణం తీసుకున్నాను. దాంతో ఇంట్లో చిన్న కిరాణా దుకాణం ఏర్పాటు చేసుకున్నా. మా ఇంటి వద్ద ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు నివసించేవారు. వారికి ఒకసారి ఇంట్లో చేసిన పచ్చడి విక్రయించాను. మంచి స్పందన రావడంతో దాన్నే వ్యాపారంగా మార్చుకున్నా. మామిడి, నిమ్మకాయ, టమాట, చింతకాయ, కాకరకాయ, కొత్తిమీర, చికెన్, ఉసిరికాయ పచ్చళ్లు పెట్టి విక్రయిస్తున్నాను. వ్యాపారం బాగా నడుస్తోంది. జిల్లాతో పాటు ఇతర రాష్ట్రాలు, దుబాయ్, అమెరికా వంటి దేశాలకు పంపిస్తున్నా. కుటుంబ పోషణలో భాగస్వాము రాలైనందుకు సంతోషంగా ఉంది. నేను గత పదేళ్లుగా పిండి వంటలు చేస్తూ స్వయం ఉపాధి పొందుతున్నాను. మహిళా సంఘం ద్వారా మొదటిసారి రూ.10 వేల రుణం తీసుకున్నాను. సకాలంలో చెల్లించాను. నాలుగు నెలల కిందట రూ.50 వేల రుణం తీసుకున్నాను. లడ్డూలు, అరిసెలు, కారంపూస, సకినాలు, గారెలు వంటి పిండి వంటలు చేసి విక్రయిస్తూ స్వయం ఉపాధి పొందుతున్నాను. శుభకార్యాలతో పాటు ఆర్డర్లపై చేసి అందిస్తాను. మహిళలు ముందుకు వచ్చి స్వయం ఉపాధి పొంది కుటుంబ పోషణలో తమ పాత్ర పోషించాలి.

# కరవు కాటేసింది.. ఆదుకోండి సారూ



పలమనేరు : కనీసం పెట్టుబడులూ దక్కలేదు. పశుగ్రాసం లేక మూగజీవాలు ఇబ్బందులు పడ్డాయి. చేసేది లేక వాటిని తెగనమ్ముకుని జీవనం సాగించాం. కరవు రైతుల జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. సాయం చేసి ఆదుకోవాలని పలువురు రైతులకు జిల్లాలో కరవు పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందం ఎదుట మొర పెట్టుకున్నారు. జిల్లాలోని కరవు పరిస్థితిని అంచనా వేసేందుకు కృష్ణా, గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్ సభ్యుడు, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ పి. దేవేంద్రరావు నేతృత్వంలో కేంద్రం బృందం జేసీ శ్రీనివాసులతో కలిసి జిల్లాలో పర్యటించారు. ముందుగా పలమనేరు మండలం గుండ్లపల్లె, శ్రీరంగరాజపురం గ్రామాల్లో వేరుసెనగ పంట నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ ఆక్రందన అధికారుల ఎదుట వెలిబుచ్చారు. అనంతరం జేసీ మాట్లాడుతూ కరవు మండలాలుగా ప్రకటించిన పలమనేరు, రామకుప్పం, గంగవరం, రొంపిచెర్లలో భూగర్భ జలమట్టాలు, నీటి లభ్యత తక్కువగా ఉందన్నారు. దానికి అనుగుణంగా రైతులు పంటలు పండిస్తున్నారని చెప్పారు. జిల్లాలో 2023 ఖరీఫ్‌లో 51,266 హెక్టార్లలో వేరుసెనగ సాధారణ సాగు లక్ష్యం కాగా కేవలం 15,038 హెక్టార్లలో సాగైందన్నారు. అందులోనూ చాలా మేర ఎండిపోయినట్లు గుర్తించామని బృందానికి వివరించారు. అనంతరం కేంద్ర బృంద సభ్యులు దేవేంద్రరావు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నివేదిక రూపంలో కేంద్రానికి అందజేస్తామన్నారు. రైతుల ఇబ్బందులు, పంట నష్టంపై సమగ్ర వివరాలు పొందుపరుస్తామని హామీ ఇచ్చారు. శిక్షణ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి ప్రసన్న, జిల్లా వ్యవసాయాధికారి మురళీధర్‌రెడ్డి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి ప్రభాకర్, జిల్లా పట్టుపరిశ్రమ అధికారి శోభారాణి పాల్గొన్నారు. నాకున్న 2 ఎకరాల్లో వేరుసెనగ సాగు చేశా. పెట్టుబడి రూ.70 వేలు వచ్చింది. అయితే దిగుబడులు రాకపోవడంతో కేవలం రూ.10 వేలు మాత్రమే చేతికి వచ్చింది. అప్పు తెచ్చి సాగు చేపట్టా. గతంలో దిగుబడిలో విత్తనం కోసం కొంత మేర దాచుకునే వాళ్లం. ఇప్పుడా పరిస్థితి లేదు. పరిహారంతో పాటు, రాయితీ విత్తనాలు అందించాలి.

# పని భారం.. అల్ప వేతనం ఆశాల నిరసన పర్వం



అమలాపురం:గర్భిణులు, బాలింతలు, శిశువుల ఆరోగ్య సంరక్షణతోపాటు అందరూ ఆరోగ్యంగా ఉండాలని అహర్నిశలు కష్టపడుతూ ఇంటింటికీ వెళ్లి నవ్వుతూ పలకరించే ఆశా కార్యకర్తలు పోరుబాట పట్టారు. తమ సమస్యలు పరిష్కరించకుండా వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని నిరసిస్తూ ఆశాలు మహాధర్నా, వంటావార్పు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అమలాపురంలోని కలెక్టరేట్ ఎదురుగా సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం జిల్లా నలుమూలల నుంచి సుమారు వెయ్యిమంది ఆశా కార్యకర్తలు కదం తొక్కారు. ఎన్నికలకు ముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానాలు చెప్పినట్లు తమకు కనీస వేతనం కూడా చెల్లించడం లేదని వాపోతున్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పని భారం పెంచిందన్నారు. రూ.10 వేలు ఇస్తున్నామనే పేరుతో 24 గంటలు వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, వైద్యారోగ్య సిబ్బంది చేయాల్సిన అనేక రకాల పనులు తమతోనే చేయిస్తున్నారని బాధపడుతున్నారు. శిక్షణ ఇవ్వకుండా 14 రకాల యాప్‌ల ద్వారా పనిచేయిస్తున్నారన్నారు. ఫోన్లు పనిచేయకపోతే కొత్తవి కొనుక్కుని పనిచేయాలని, లేదంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని, 26 రకాల రికార్డులు రాయాలని హింసిస్తున్నారని, ఎన్‌హెచ్‌ఎం నిబంధనలకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోందని వాపోయారు. ఒత్తిడి తట్టుకోలేక మానసిక ఆందోళనకు గురవుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోకపోవడంతోనే తమ సమస్యలపై పోరుకు సిద్ధమయ్యామని తెలిపారు. కలెక్టరేట్ వద్ద రహదారిపై బైఠాయించి తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గేది లేదని, భారీఎత్తున పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. కె.కృష్ణవేణి, దుర్గాప్రసాద్, ఎన్.బలరాం, బి.ఎస్తేర్‌రాణి, సూర్యవతి, సీత, వరలక్ష్మి, రాణి తదితరులు పాల్గొన్నారు. ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి. పనిభారం తగ్గించాలి. రికార్డులు, ఆన్‌లైన్ ఏదో ఒకటే పనిచేయించాలి. సంక్షేమ పథకాలు అమలు చేయాలి. కరోనా కాలంలో మరణించిన ఆశాలకు రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలి. ఏ కారణంతోనైనా ఆశావర్కరు మరణించినా రూ.10 లక్షల గ్రూపు బీమా వర్తింపజేయాలి. ఉద్యోగ విరమణ ప్రయోజనాలు రూ.5 లక్షలు ఇవ్వాలి. 62 ఏళ్ల ఉద్యోగ విరమణ జీవోను వర్తింపజేయాలి.

# కడుపు మండుతుంటే కవ్వింపు చర్యలా?



కాకినాడ– న్యూస్‌టుడే బృందం: సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు రోడ్డెక్కారు... సర్కారు పట్టించుకోవడంలేదనికడుపు మండి మూడు రోజులుగా సమ్మెచేస్తున్నారు.. పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వం ప్రత్యామ్నాయం పేరు చెప్పి రెవెన్యూ, ఐసీడీఎస్, సచివాలయ సిబ్బందిని రంగంలోకి దింపేసింది. తాళాలు పగలగొట్టించి మరీ కేంద్రాలు తెరిపించింది.. సుత్తులు, బండరాళ్లు, గునపాలతో వీరు రావడం చూసి నివ్వెరపోవడం స్థానికుల వంతయింది. కొన్నికేంద్రాల వద్ద వైకాపా నాయకులు దగ్గరుండి మరీ తాళాలు బద్దలుకొట్టడం విమర్శలకు తావిచ్చింది. సమ్మెపై ఉక్కుపాదం మోపినా ఆందోళన విరమించేదిలేదని అంగన్‌వాడీ సిబ్బంది స్పష్టంచేశారు. కలెక్టరేట్, ఐసీడీఎస్ పీడీ, తహసీల్దారు కార్యాలయాల ఎదుట దీక్షలు కొనసాగాయి. వీరికి తెదేపా, జనసేన నాయకులు మద్దతు తెలిపారు. మరికొన్నిచోట్ల చిన్నారుల తల్లులు సైతం సంఘీభావం పలికారు. ప్రభుత్వ ఆదేశాలతో రెవెన్యూ, ఐసీడీఎస్, మున్సిపల్, గ్రామ– వార్డు సచివాలయ సిబ్బంది శుక్రవారం తాళాలు పగలగొట్టి అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచారు. కొన్నిచోట్ల అంగన్‌వాడీ కార్యకర్తలతోపాటు తెదేపా, జనసేన నాయకులు ప్రతిఘటించారు.. సమ్మె విఫలం చేయడానికి వైకాపా నాయకులను, కీలక శాఖలను ప్రభుత్వం రంగంలోకి దింపడంపై అభ్యంతరం వ్యక్తమైంది. తాము అద్దెకిచ్చిన భవనాల తాళాలను పగలగొట్టడం ఏమిటని యజమానులు సైతం నిలదీశారు. తాళ్లరేవు మండలం కోరింగ పంచాయతీ సీతారామపురంలో పంచాయతీ కార్యదర్శి రామరాజు, వైకాపా నాయకులు పెయ్యల శ్రీనివాస్, పెసింగి వర్మ సమక్షంలో ప్రైవేటు వ్యక్తితో అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగలగొట్టించారు. మాధవరాయునిపేటలో వైకాపా నాయకుడు ఎన్.శ్రీమన్నారాయణ దగ్గరుండి తాళం పగలగొట్టించి తెరిపించారు. జి.వేమవరంలో వైకాపా నాయకులు ఎన్.శ్రీనివాసరావు, మట్టా లింగమూర్తి కేంద్రం తెరిపించారు. నీ అమలాపురం మార్కెట్ వీధిలో వైకాపా కౌన్సిలర్ బండారు గోవింద్ స్వయంగా కేంద్రం తాళాలు పగలగొట్టారు.

# రెచ్చిపోతున్న భూబకాసురులు



జగ్గంపేట,:సీలింగ్, మిగులు భూములు ఎక్కడికక్కడ కబ్జాకు గురవుతున్నాయి. వీటికి సంబంధించిన దస్త్రాలను సైతం కొందరు పెద్దలు తారుమారు చేస్తున్నారు. ఎకరం సుమారు రూ.40 లక్షలు పలికే సీలింగ్, మిగులు భూములను ఇప్పటికే కొందరు ప్రజాప్రతినిధుల అండదండలతో దర్జాగా సాగు చేసుకుంటున్నారు. రాజపూడి, గుర్రంపాలెం రెవెన్యూ పరిధిలో సుమారు ఏడు ఎకరాల సీలింగ్ భూములు భూస్వాముల స్వాధీనంలో ఉన్నాయి. 270/2ఎలో సుమారు 10.30 ఎకరాలు ఉండగా నాలుగేళ్ల క్రితం గుర్రంపాలెం గ్రామంలో తప్పుడు పత్రాలు సృష్టించి 2.50 ఎకరాలకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మరో రెండు ఎకరాల సీలింగ్ భూమిని ఆక్రమించుకుని ఆయిల్‌పాం తోటలు వేసుకుని దర్జాగా అనుభవిస్తున్నారు. బడా భూస్వామి ఆక్రమించుకున్న భూమిని ఆనుకుని ఉన్న 6.63 ఎకరాల సీలింగ్ భూమిని తృణమో ఫణమో ఇచ్చి రాయించేందుకు ప్రయత్నాలు జోరుగా చేస్తున్నట్లు తెలుస్తోంది. గుర్రంపాలెం శివారు బలభద్రపురం గ్రామ రెవెన్యూ పరిధిలో 270/2ఎలో ఉన్న మరో 6.63 ఎకరాల కోసం వైకాపాకు చెందిన నాయకులు ఎర వేస్తున్నారు. ఈ భూములను 20 ఏళ్లుగా సాగుచేసుకుంటున్న దళితులు, బీసీలను పక్కన పెట్టి అధికార పార్టీకి చెందిన సర్పంచి తనయుడితో సహా మరో 8 మంది పార్టీ కార్యకర్తలకు పట్టాలు మంజూరు చేసేందుకు పంచాయతీలో తీర్మానం చేసి తహసీల్దారు కార్యాలయానికి పంపించారు. రెవెన్యూ అధికారులు 16 మందికి పట్టాలు మంజూరుకు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. 16 మంది లబ్ధిదారుల్లో ఏడుగురు మాత్రమే సాగుదారులు ఉండగా మిగిలినవి అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులే ఉన్నట్లు తెలుస్తుంది. దీనిపై 16 రోజులుగా సాగుదారులు ఆందోళనబాట పట్టడంతో ఆర్డీవో చర్చించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. సీలింగ్ భూములను పార్టీ నాయకులకు కట్టబెట్టే యత్నంతో ఎమ్మెల్యే చంటిబాబు పాత్ర ప్రధానంగా ఉందని సాగుదారులు ఈ సందర్భంగా ఆరోపిస్తున్నారు.

# ఈఎస్ఐకి సామగ్రి సరఫరా నిలిపివేత



రాజమహేంద్రవరం:కార్మికులకు ఉండేదే తక్కువ జీతాలు. ఆ మొత్తంతోనే కుటుంబాన్ని పోషించుకోవాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తితే బోలెడు ఖర్చు. వారికి వైద్య సేవలు అందించేందుకు ఈఎస్ఐ ఆసుపత్రే ఆధారం. అలాంటి కీలకమైన రాజమహేంద్రవరం ఈఎస్ఐ ఆసుపత్రికి సుస్తీ చేసింది. అనారోగ్య సమస్యతో వెళ్తే, వ్యాధి నిర్ధారణ చేసే పరిస్థితి లేకపోవడంతో ప్రైవేటు ల్యాబ్‌లకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంటోంది. సాధారణ బీపీ, మధుమేహం తదితర పరీక్షలు మినహాయిస్తే మిగిలిన వాటికి అవసరమైన రసాయనాలు మాత్రం నెలల తరబడి రావట్లేదు. సిరంజీలు, దూది, ఐవీ సెట్లు లేకపోవడం గమనార్హం. ఇదేమని ప్రశ్నిస్తే గుత్తేదారుకు బకాయిలు చెల్లించకపోవడంతో ఆపేశారని వైద్యాధికారులు చెబుతున్నారు. సెంట్రల్ డ్రగ్‌స్టోర్‌కు విలువైన మందులు సరఫరా అవుతున్నా సిరంజీలు, సిలైన్స్, ఐవీ సెట్స్ లేవు. కొన్ని సందర్భాల్లో వైద్యులు కొంతమేర చందాలు వేసుకుని సమకూర్చుతున్నారు. లేకుంటే కార్మికులే కొనుగోలు చేసుకోవాలి. డ్రగ్ స్టోర్ నుంచి ఉభయగోదావరి జిల్లాకు ఆర్టీసీ ద్వారా మందులు సరఫరా చేయాల్సి ఉంది. రెండేళ్లుగా ఆ బిల్లులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.7 లక్షల బకాయిలు పేరుకుపోయాయి. ఆర్టీసీ ముందుకు రాకపోవడంతో ఆసుపత్రి అంబులెన్స్ వాహనాల్లో సరఫరా చేస్తున్నారు. ఆసుపత్రిలో సాధారణంగా 24 రకాల పరీక్షలకు అవకాశం ఉన్నా సాధారణ మినహా సగం మేర ఇతర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయట్లేదు. మలేరియా, డెంగీ, హెచ్‌ఐవీ, సీఆర్‌పీ, ఆర్ఏ, ఏఎస్‌వో, థైరాయిడ్ తదితర పరీక్షలు నెలల తరబడి జరగట్లేదు. సెల్‌కౌంట్‌కు సంబంధించిన రసాయనాలు సైతం తక్కువగా ఉన్నాయి. ప్రైవేటుగా చేయిస్తే రూ.100 నుంచి రూ.500 వరకు కార్మికులపై భారం పడుతోంది. గతంలో నెలకు సగటున మూడు వేల పరీక్షలు జరగ్గా, ప్రస్తుతం ఆ సంఖ్య 1,000 దాటట్లేదు. కొన్ని పరిశ్రమలు సామాజిక బాధ్యతతో రూ.లక్షల విలువైన యంత్ర సామగ్రి అందిస్తున్నారు. రసాయనాలు, సర్జికల్ సామగ్రి సరఫరా చేసే గుత్తేదారుకు సుమారు రూ.4 లక్షల బకాయిలు ఉండడంతో వాటి సరఫరా నిలిపేశారు. దీంతో విలువైన యంత్ర సామగ్రిని వినియోగించలేని పరిస్థితి.

# విద్యుత్తు పొదుపు పాటిద్దాం



రాజమహేంద్రవరం: ప్రతిఒక్కరూ విద్యుత్తు వినియోగంలో పొదుపు పాటించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జేసీ తేజ్‌భరత్ సూచించారు. విద్యుత్తు పొదుపుపై గృహాలు, పరిశ్రమలు, వ్యాపార సముదాయాల ప్రజలకు ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టరేట్ ఆవరణలో జాతీయ విద్యుత్తు పొదుపు వారోత్సవాలు, అవగాహన ర్యాలీని జెండాఊపి ఆయన ప్రారంభించారు. గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొదుపు చర్యలు పాటించడం ద్వారా బొగ్గు, గ్యాస్, క్రూడ్‌ఆయిల్ వంటి శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించి భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈపీడీసీఎల్ రాజమహేంద్రవరం సర్కిల్ ఎస్ఈ టి.ఇ.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ ఈ వారోత్సవాలను ఈ నెల 20 వరకు నిర్వహిస్తామన్నారు. తొలిరోజు ర్యాలీ నిర్వహించామని, మిగిలిన రోజుల్లో 'విద్యుత్తు పొదుపు–ప్రాముఖ్యత'పై అవగాహన సదస్సులు, విద్యార్థులకు పోటీలు, జానపద కళాప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఆర్డీవో చైత్రవర్షిణి, విద్యుత్తుశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. విధి నిర్వహణలో అలసత్వం చూపరాదని, ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో నూరుశాతం సాధించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తేజ్‌భరత్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పశు సంవర్ధక, వ్యవసాయ, పౌరసరఫరాల తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. నిబద్ధతతో బాధ్యతలు నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలని, తుపానుకు దెబ్బతిన్న పంటలకు సంబంధించి గణన(ఎన్యుమరేషన్) త్వరగా పూర్తిచేసి తుది నివేదిక సమర్పించాలని సూచించారు. అనంతరం రీసర్వేపై మండల స్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయసేందుకు తహసీల్దార్లు తమ పరిధిలోని సిబ్బందికి సరైన మార్గనిర్దేశం చేయాలన్నారు. సమ్మె కారణంగా జిల్లాలో మూతపడిన అంగన్‌వాడీ కేంద్రాల్లో 1,541 కేంద్రాలు గురువారం తెరిపించామని, ఇంకా తెరుచుకోని 15 కేంద్రాల్లో పిల్లలు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. 22,403 మంది రైతుల నుంచి మొత్తం 1,63,633.440 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 20,256 ఎఫ్‌టీవోలకు గాను రూ.212.42 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు చెప్పారు.

# మిగ్‌జాం నష్టం రూ.246.52 కోట్లు



రాజమహేంద్రవరం: ఇటీవల సంభవించిన మిగ్‌జాం తుపాను జిల్లాను అతలాకుతలం చేసింది. ప్రజలకు అపార నష్టాన్ని మిగిల్చింది. భారీ వర్షాలతో పలు గ్రామాలను ముంచింది. ఈదురుగాలులతో బీభత్సం సృష్టించింది. ఆయా ప్రభుత్వ శాఖల పరిధిలో మొత్తం రూ.246.52 కోట్ల మేర నష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేశారు. దీనిలో తాత్కాలిక నష్టం రూ.27.7 కోట్లుగా, శాశ్వత నష్టం రూ.219.44 కోట్లుగా అంచనా వేశారు. శాఖల వారీగా సంభవించిన నష్టాలపై అంచనా నివేదికలను ప్రభుత్వానికి పంపించారు. ఈ ప్రకారం జిల్లాలోని 18 మండలాల్లో 98 గ్రామాలు ప్రభావితంకాగా 12 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. 1,275 మంది తుపాను ప్రభావానికి గురయ్యారు. పట్టణాల్లో ఎక్కడా ముంపు లేదని నివేదికలో పేర్కొనడం గమనార్హం. ఆయా గ్రామాల్లో సహాయక చర్యల్లో భాగంగా 32 ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు 576 ఆహార పొట్లాలు, 960 తాగునీటి ప్యాకెట్లు, 25.15 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. శాఖల వారీగా నష్టం వివరాలిలా ఉన్నాయి. మొత్తం 173 గృహాలు దెబ్బతిన్నాయి. వీటిలో పూర్తిగా దెబ్బతిన్న పక్కాఇల్లు ఒకటి, కచ్చాఇళ్లు 27 ఉన్నాయి. పాక్షికంగా దెబ్బతిన్నవి 83 ఉండగా వీటిలో గుడిసెలు 62, నీట మునిగినవి 1057, ఎక్కువ సమయం 24 గంటలకు పైగా ముంపులో ఉన్నవి 1057, వారం రోజుల కంటే ఎక్కువ కాలం ముంపులో ఉన్నవి 369 ఉన్నాయి. దెబ్బతిన్న ఇళ్ల మొత్తం అంచనా విలువ రూ.17.3 లక్షలుగా చూపారు. పశుసంవర్ధక: ఆవులు ఆరు, గొర్రెలు 5 మృతిచెందగా రూ.2.10 లక్షల నష్టం జరిగింది. పౌల్ట్రీ, పశువుల కొట్టాలు, పశువైద్యశాలకు ఎటువంటి నష్టం జరగలేదు. ఆర్అండ్‌బీ: భారీ వర్షాలకు 347.12 కిలోమీటర్ల మేర ఉపరితల రోడ్లు దెబ్బతిన్నాయి. తాత్కాలిక నష్టాలు రూ.11.19 కోట్లు, శాశ్వత నష్టాలు రూ.137.15 కోట్లు. పంచాయతీరాజ్: మొత్తం 224.08 కిలోమీటర్ల మేర 70 రోడ్లు దెబ్బతిన్నాయి. మూడు భవనాలు పాడయ్యాయి. శాఖాపరంగా తాత్కాలిక నష్టాలు రూ.1588.8 లక్షలు, శాశ్వత నష్టాలు రూ.7987.3 లక్షలు. పురపాలక: ఆయా పట్టణాల్లో 91 వీధి దీపాలు, ఒక భవనం దెబ్బతినగా మొత్తం రూ.1.36 కోట్ల నష్టం జరిగింది. మత్స్యశాఖ: దెబ్బతిన్న పడవలు, వలలు 9, పూర్తిగా దెబ్బతిని పాడైపోయిన పడవ ఒకటి, నష్టం జరిగిన చేపలు, రొయ్యల చెరువులు 12. మొత్తం మత్స్య సంపద నష్టం రూ.12.72 లక్షలు. విద్యుత్తు: 33 కేవీ ఫీడర్లు 46, 11 కేవీ ఫీడర్లు 238, సబ్‌స్టేషన్లు 46 తుపాను ప్రభావానికి గురయ్యాయి. 33 కేవీ స్తంభాలు 14, 11 కేవీ స్తంభాలు 111, ఎల్‌టీ స్తంభాలు 74 దెబ్బతిన్నాయి. మొత్తం శాఖాపరంగా రూ.73.8 లక్షలు నష్టం వాటిల్లింది. వ్యవసాయం: వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించి మొత్తం 16352.37 హెక్టార్లలో వివిధ పంటలు తుపాను ప్రభావానికి గురయ్యాయి. వీటిలో 14621.8 హెక్టార్లలో వ్యవసాయ, 1730.57 హెక్టార్లలో ఉద్యాన పంటలు ఉన్నాయి. వీటికి సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో నష్టంపై చేపట్టిన గణన చివరి దశకు వచ్చింది. ఈ జాబితాను ఈ నెల 18 నుంచి 23 వరకు ఆర్బీకేల వద్ద ప్రదర్శించి తుది జాబితాను 24న ప్రభుత్వానికి పంపించనున్నట్లు సంబంధిత శాఖల అధికారులు చెబుతున్నారు.

# దళితుల భూముల్లో ఇసుక దోపిడీ



తాళ్లపూడి, న్యూస్‌టుడే: అక్రమార్కులు లంకభూములనూ వదలట్లేదు. తాతముత్తాల నుంచి సంక్రమించిన భూముల్లోకి చొరబడ్డారు. ఇటీవల ఓ గ్రామానికి చెందిన ప్రజలు అడ్డుకుంటే రెండురోజులు నిలిపేశారు. తాజాగా మరో వైపు నుంచి తవ్వి, తరలిస్తుండటంతో మరో గ్రామం ప్రజలు అడ్డుకున్నారు. ఇదంతా జరుగుతోంది.. హోంమంత్రి తానేటి వనిత నియోజకవర్గమైన తాళ్లపూడి మండలంలో. వివరాల్లోకి వెళ్తే.. తాళ్లపూడి మండలం బల్లిపాడు, కొవ్వూరు మండలం చిడిపి సరిహద్దులో ఓపెన్‌ర్యాంపులో ఇసుక అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి. ఈనెల 12న చిడిపి గ్రామానికి చెందిన 97 మంది దళిత రైతులు వీటిని అడ్డుకున్నారు. తవ్వకాలు నిలిచిపోయాయి. ప్రస్తుతం మరోవైపు నుంచి తవ్వకాలు సాగిస్తుండటంతో తాళ్లపూడి మండలం వేగేశ్వరపురానికి చెందిన 54 మంది దళితులు తవ్వకాలు అడ్డుకుని రహదారిపై నిరసన చేపట్టారు. పోలీసులు అక్కడకు చేరుకుని, ఇబ్బందులుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటి వరకు తమభూముల్లో తవ్విన ఇసుకకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ది ఫీల్డ్ లేబర్ కో–ఆపరేటివ్ సొసైటీ పేరుతో ప్రభుత్వం సుమారు 54 మందికి 54 ఎకరాలు ఇచ్చిందని వారు చెబుతున్నారు. ఏటా ఈ భూములను ఆడిట్ చేయిస్తున్నామన్నారు. సంబంధిత పట్టాలు తమ వద్దే ఉన్నాయన్నారు. తాతముత్తాతల నుంచి వచ్చిన ఈ భూముల్లో అపరాలు, కూరగాయలు, ఆకుకూరలు సాగు చేసేవారమని, వరదల కారణంగా ఇసుక మేటలు వేసిందన్నారు. రాకపోకలకు కంకర రహదారిని నిర్మించారు. ఇసుక లారీలు దిగబడిపోకుండా ఉండేందుకు కొబ్బరి కొమ్మలను వేస్తున్నారు. నాలుగైదు ట్రాక్టర్ల కొబ్బరి కమ్మలను తెచ్చి దారి ఏర్పాటు చేస్తున్నారు.

# రాయితీలు లేక నేతన్న దిగాలు

మేడికొండూరు :మంగళగిరి, తెనాలి, పొన్నూరు, ఫిరంగిపురం మండలాల్లో విస్తరించి ఉన్న ఈ సంఘాలు వేల మందికి ఉపాధి కల్పించేవి. ప్రోత్సాహకాలు, రాయితీలు లేక ప్రభుత్వ సాయం అందక వాటి మనుగడ కష్టతరంగా మారింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అయిదేళ్ల క్రితం 70 సంఘాలుండేవి. ప్రస్తుతం 28 మాత్రమే ఉన్నాయి. మిగిలినవన్నీ మూతపడ్డాయి. గతంలో కూలీలు 4,000 మంది పని చేసే వారు ప్రస్తుతం 500 మంది పనిచేస్తున్నారు. దీన్ని బట్టి సంఘాల దుస్థితిని అర్థం చేసుకోవచ్చు. స్వాతంత్ర్యం రాక ముందే ఏర్పడిన ఈ సంఘాలు అప్పట్లో ఆర్థిక వనరులుగా పేరుగాంచాయి. వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామీణులు

ఈ సంఘాల్లో కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఇప్పటికీ పొలం పనికి వెళ్లలేని వృద్ధులు, గృహిణులు సొసైటీల్లో పని చేస్తుంటారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న సంఘాల అభివృద్ధిపై ప్రభుత్వం శీతకన్నేసింది. వైకాపా పాలనలోని ఈ నాలుగున్నరేళ్లలో యారం సబ్సిడీ, పావల వడ్డీ, రిబేట్, త్రిఫ్ట వంటి పథకాలు లబ్ధిదారులకు అందలేదు.

# యువీ గుర్తుకొస్తున్నాడు.. పవర్ హిట్టర్!

## హార్దిక్‌కు వదిలేయాలని..



టీమిండియా ఆల్‌రౌండర్ శివం దూబేపై భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ప్రశంసలు కురిపించాడు.

దూబే ఆట తీరు చూస్తుంటే తనకు యువరాజ్ సింగ్ గుర్తుకు వస్తున్నాడని పేర్కొన్నాడు. టీ20 ప్రపంచకప్-2024 జట్టులో ఈ ముంబై బ్యాటర్‌కు కచ్చితంగా చోటివ్వాలని ఆకాశ్ చోప్రా బీసీసీఐకి విజ్ఞప్తి చేశాడు. అఫ్గనిస్తాన్‌తో టీ20 సిరీస్ సందర్భంగా చాలా ఏళ్ల తర్వాత టీమిండియా తరఫున బరిలోకి దిగిన శివం దూబే.. అద్భుత ఆట తీరుతో ఆకట్టుకున్నాడు. స్వదేశంలో జరిగిన ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లలో కలిపి 124 పరుగులు సాధించిన ఈ పేస్ ఆల్‌రౌండర్.. రెండు వికెట్లు తీశాడు.

పాండ్యా గైర్హాజరీలో చోటు సంపాదించి.. సత్తా చాటి తద్వారా టీమిండియా 3-0తో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. గాయం కారణంగా దూరమైన హార్దిక్ పాండ్యా స్థానంలో వచ్చిన అవకాశాన్ని ఇలా పూర్తిగా సద్వినియోగం చేసుకున్న దూబే.. ప్రపంచకప్-2024 రేసులో తానూ ఉన్నానంటూ సెలక్టర్లకు గట్టి సందేశమే పంపాడు. ఈ నేపథ్యంలో ఆకాశ్ చోప్రా మాట్లాడుతూ.. "శివం అతి సుందరం.. పవర్ హిట్టర్.. మూడో టీ20లో అతడిని ఇంకాస్త లేట్‌గా బ్యాటింగ్‌కు పంపాల్సింది. శివం కంటే ముందుగా సంజూ శాంసన్ లేదంటే.. రింకూ సింగ్‌ను బరిలోకి దించితే బాగుండేది. ఎందుకంటే శివం.. ఆచితూచి ఆడే ప్లేయర్ కాదు.. అటాకర్.

**అటాకర్.. అచ్చం యువీ మాదిరే**

బౌలర్లపై ఆధిపత్యం కొనసాగిస్తూ దూకుడు ప్రదర్శించగలడు. నాకు అతడిని చూస్తే యువీ గుర్తుకువస్తాడు. శివంను లోయర్ ఆర్డర్‌లో ఆడిస్తేనే ఇంకా మెరుగైన ఫలితాలు ఉంటాయి" అని అభిప్రాయపడ్డాడు.

**ఇద్దరూ జట్టులో ఉండాలి**

అదే విధంగా.. "తొలి రెండు మ్యాచ్‌లలో శివం దూబే ఎంత శక్తిమంతంగా సిక్సర్లు బాదాడో చూశాం. అతడి ఆట తీరుకు ముచ్చటపడి కొందరైతే హార్దిక్‌ను వదిలేసి.. దూబేను జట్టులోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. నా వరకైతే ఈ ఇద్దరూ జట్టులో ఉంటే బాగుంటుంది.

అఫ్గన్‌తో మూడు మ్యాచ్‌లలో అదరగొట్టి తాను ప్రపంచకప్ రేసులో ఎవరి కంటే తక్కువ కాదని దూబే నిరూపించాడు. అసలైన పోటీదారు అనిపించుకున్నాడు. ఐపీఎల్‌లోనూ దూబే ఇలాగే రాణిస్తే.. టీమిండియాలోకి రాకుండా అతడిని ఎవరూ ఆపలేరు" అని మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలు పంచుకున్నాడు.

# పాకిస్తాన్ క్రికెట్‌కు మరో షాక్..

## దేశాన్ని వీడనున్న వికెట్ కీపర్..!



వరుస ఓటములతో పాటు బోర్డు రాజకీయాలు, ఛైర్మన్ రాజీనామాతో సతమతమవుతున్న పాకిస్తాన్ క్రికెట్‌లో మరో కుదుపు. ఆ జట్టు మాజీ సారథి, ప్రస్తుతం టెస్టులలో వికెట్ కీపర్‌గా కొనసాగుతున్న సర్ఫరాజ్ అహ్మద్.. దేశాన్ని వీడనున్నట్టు పాకిస్తాన్ మీడియా కోడై కూస్తోంది. 2017లో తన సారథ్యంలోనే ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్తాన్‌కు అందించిన సర్ఫరాజ్.. ఇటీవల కాలంలో మహ్మద్ రిజ్వాన్‌తో పాటు ఇతర వికెట్ కీపర్ల నుంచి పోటీని తట్టుకోలేక జట్టులో ప్లేస్ కోసం నానా తంటాలు పడుతున్న విషయం తెలిసిందే. సర్ఫరాజ్ ఇటీవలే పాకిస్తాన్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా టెస్టులలో ఆడాడు. వైట్ బాల్ క్రికెట్‌లో పాకిస్తాన్ తరఫున 2021లో ఆడాడు. 2019 వన్డే వరల్డ్ కప్ తర్వాత ఫామ్ లేమితో పాటు మహ్మద్ రిజ్వాన్ మూడు ఫార్మాట్లలో వికెట్ కీపర్‌గా కొనసాగుతుండటంతో సెలక్టర్లు సర్ఫరాజ్ అహ్మద్‌ను పట్టించుకోలేదు. కానీ గతేడాది అతడు జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. అయితే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అతడిని పట్టించుకోకపోయినా సర్ఫరాజ్.. టెస్టు క్రికెట్‌లో మాత్రం అడపాదడపా అవకాశాలు అందుకుంటున్నాడు. కానీ ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో పాక్ జట్టు అతడిని బ్యాకప్ వికెట్ కీపర్‌గా వాడుకుంది. దీంతో ఇక్కడ ఉంటే తాను జట్టుతో ఉంటూ విమానాల్లో తిరగడం తప్ప ఆడేదేమీ ఉండదని సర్ఫరాజ్ భావిస్తున్నాడట. అందుకే పాకిస్తాన్ నుంచి పూర్తిస్థాయిలో యూకేకు మకాం మార్చాలని, అక్కడే ఉంటూ కౌంటీలు, ఫ్రాంచైజీ క్రికెట్‌లో ఆడాలని కోరుకుంటున్నట్టు తాజా నివేదికల ద్వారా తెలుస్తున్నది.

అయితే సర్ఫరాజ్ కోరుకున్నట్టు అతడికి ఫ్రాంచైజీ క్రికెట్‌లో అవకాశాలు దక్కుతాయా..? అనేది అనుమానమే. 36 ఏండ్ల వయసున్న సర్ఫరాజ్‌ను తీసుకోవడానికి ఏ ఫ్రాంచైజీ ముందుకొస్తుందనేది కూడా ప్రశ్నార్థకమే. తాను పాక్ వదిలి యూకేకు వెళ్లినా త్వరలో పాకిస్తాన్‌లో జరగాల్సి ఉన్న పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో మాత్రం ఆడతానని తాను ప్రాతినిథ్యం వహిస్తున్న క్వెట్టా గ్లాడియేటర్స్ మేనేజ్‌మెంట్‌కు తెలిపాడంట. మరి ఈ సీజన్ ముగిసిన తర్వాత సర్ఫరాజ్ పాక్‌ను వీడతాడా..? లేక ఇవన్నీ పుకార్లేనా..? అనేది తెలియాలంటే పీఎస్ఎల్ అయ్యేదాకా వేచి చూడాల్సిందే.

# ఆ ముగ్గురికి లక్కీ చాన్స్.. భారత 'ఏ' జట్టులో రింకూ, తిలక్, అర్ష్‌దీప్



సొంతగడ్డపై ఇంగ్లండ్ లయన్స్‌తో జరుగుతున్న సిరీస్ ఆఖరి రెండు మ్యాచ్‌లకు బీసీసీఐ భారత ఏ స్క్వాడ్‌ను ఎంపిక చేసింది. దక్షిణాఫ్రికా పర్యటనలో రాణించిన యువ కెరటాలు అర్ష్‌దీప్ సింగ్, రింకూ సింగ్, తిలక్ వర్మలకు సెలెక్టర్లు చోటిచ్చారు.

కుమార్ కుషగ్ర, ఉపేంద్ర యాదవ్‌లు వికెట్ కీపర్లుగా ఎంపికయ్యారు. అహ్మదాబాద్ స్టేడియంలో జనవరి 24న 2వ మ్యాచ్ మొదలవ్వనుంది. ఇదే స్టేడియంలో ఫిబ్రవరి 1న మొదటి మ్యాచ్ జరుగనుంది.

భారత ఏ జట్టు స్క్వాడ్ రెండో మ్యాచ్ : అభిమన్యు ఈశ్వరన్(కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పాటిదార్, సర్ఫరాజ్ ఖాన్, తిలక్ వర్మ, కుమార్ కుషగ్ర(వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, సౌరభ్ కుమార్, అర్ష్‌దీప్ సింగ్, తుషార్ దేశ్‌పాండే, విద్వత్ కవెరప్ప, ఉపేంద్ర యాదవ్(వికెట్ కీపర్), ఆకాశ్ దీప్, యశ్ దయాల్.

భారత ఏ జట్టు స్క్వాడ్ మూడో మ్యాచ్ : అభిమన్యు ఈశ్వరన్(కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పాటిదార్, తిలక్ వర్మ, రింకూ సింగ్, కుమార్ కుషగ్ర, వాషింగ్టన్ సుందర్, షామ్స్ ములాని, అర్ష్‌దీప్ సింగ్, తుషార్ దేశ్‌పాండే, విద్వత్ కవెరప్ప, ఉపేంద్ర యాదవ్, ఆకాశ్ దీప్, యశ్ దయాల్. అహ్మదాబాద్‌లో జరుగుతున్న తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ లయన్స్ తొలి ఇన్నింగ్స్‌ను 553 పరుగులకు డిక్లేర్ చేసింది. అనంతరం రజత్ పాటిదార్(151) సెంచరీ బాదడంతో భారత ఏ జట్టు 227 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌ను లయన్స్ జట్టు 163 పరుగులకు డిక్లేర్ చేసింది. ప్రస్తుతం భారత జట్టు 223 పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయింది. శ్రీకర్ భరత్(4), మనవ్ సుతార్(12) ఆడుతున్నారు. మ్యాచ్ గెలవాలంటే మరో 267 పరుగులు కావాలి. కానీ, టెయిలెండర్లు ఏ మేరకు పోరాడతారు? అనేది చూడాలి.

# మీతో కరచాలనం చేయం..!

## యుద్ధాన్ని గుర్తుచేస్తున్నామంటున్న ఉక్రెయిన్ టెన్నిస్ ప్లేయర్లు



మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న ఆస్ట్రేలియా ఓపెన్‌లో పాల్గొంటున్న ఉక్రెయిన్ టెన్నిస్ క్రీడాకారులు ఆట, క్రీడా స్ఫూర్తి కంటే తమకు దేశమే ఎక్కువని మరోసారి చాటిచెబుతున్నారు. రష్యా, బెలారస్ క్రీడాకారులతో ఆడే మ్యాచ్‌లలో గెలిచినా ఓడినా మ్యాచ్ ముగిశాక వారికి కనీసం 'కరచాలనం' (హ్యాండ్‌షేక్) కూడా ఇవ్వడం లేదు. మెల్‌బోర్న్‌లో శుక్రవారం.. మహిళల సింగిల్స్‌లో భాగంగా మూడో రౌండ్ మ్యాచ్‌లలో టాప్ సీడ్ అరీనా సబలెంకతో తలపడిన ఉక్రెయిన్ ప్లేయర్ లెసియా సురెంకో.. ఆట ముగిశాక ఆమెకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. కనీసం నెట్ దగ్గరకు కూడా రాకుండా ఆమె సబలెంక నుంచి దూరం జరుగుతూ కనిపించింది. ఇక మరో మ్యాచ్‌లో ఉక్రెయిన్‌కే చెందిన మార్టా కోస్టిక్.. మూడో రౌండ్‌లో రష్యన్ ప్లేయర్ ఎలీనా అవనేశ్యన్‌ను ఓడించి నాలుగో రౌండ్‌కు చేరుకుంది. ఆట ముగిశాక మార్టా సైతం.. ఎలీనాతో హ్యాండ్ షేక్‌కు 'నో' చెప్పింది. సబలెంకతో మ్యాచ్ ఓడాక లెసియా మాట్లాడుతూ 'నా దేశంలో ప్రస్తుతం యుద్ధం జరుగుతోంది. దానిని నేను ఈ ప్రపంచానికి మరోసారి తెలియజేయాలనుకున్నాను. నేను ఇది పూర్తిగా ఉక్రెయిన్ కోసమే చేశాను. నేను చేసింది సరైనదే అని అనుకుంటున్నాను..' అని తెలిపింది. రష్యా - ఉక్రెయిన్ మధ్య 2022 పిబ్రవరి నుంచి యుద్ధవాతావరణం నెలకొంది. ఫిబ్రవరి 24న రష్యా.. ఉక్రెయిన్‌ను ఆక్రమించుకోవడానికి తన సేనలను ఉసిగొల్పింది. ఈ యుద్ధం ద్వారా ఇరు దేశాల నుంచి వేలాది మంది సైనికులు, అమాయక ప్రజలు మరణించారని నివేదికలు వెల్లడవుతున్నాయి. సుమారు రెండేండ్లుగా సాగుతున్న ఈ యుద్ధం ఇప్పటికీ సాగుతూనే ఉంది. యుద్ధం మొదలైనప్పట్నుంచే ఉక్రెయిన్ క్రీడాకారులు.. రష్యాతో ఆడే క్రీడల్లో తమ నిరసనను ఏదో ఒక రూపంలో తెలియజేస్తూనే ఉన్నారు.

# పాకిస్థాన్ క్రికెట్‌లో ముసలం.. పీసీబీ చైర్మన్ రాజీనామా



వరల్డ్ కప్ తర్వాత పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. వీదేశీ కోచ్‌లను తొలగిండచడం, సెలెక్టన్ కమిటీ సభ్యుల ఎంపికపై వివాదం మరువక ముందే..

మరో షాకింగ్ న్యూస్.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ జకా అష్రఫ్ రాజీనామా చేశాడు. పదవి చేపట్టి ఏడాది కాకముందే పీసీబీ మేనేజ్‌మెంట్ కమిటీ నుంచి అష్రఫ్ వైదొలిగాడు. పాక్ జట్టు వరుస వైఫల్యాల నేపథ్యంలో అతడు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. అయితే.. బోర్డుఅధ్యక్షుడిగా అష్రఫ్ పనితీరుపై కొందరు అసంతృప్తిగా ఉన్నారని సమాచారం. 'పాక్ క్రికెట్‌ను వృద్ధిలోకి తెద్దామనుకున్నా. కానీ, ఆ విధంగా పని చేయడం నాకు సాధ్యం కాలేదు. నా స్థానంలో ఎవరిని నామినేట్ చేయాలనేది ప్రధాన మంత్రి అన్వర్ ఉల్ హక్ కకార్ నిర్ణయం తీసుకుంటారు' అని అష్రఫ్ తెలిపాడు. గడిచిన రెండేండ్ల కాలంలోనే పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు ముగ్గురు అధ్యక్షులు మారారు. రమిజ్ రజా తర్వాత నజం సేథీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టాడు. అయితే.. ప్రధానిగా ఇమ్రాన్ ఖాన్ పదవీ కాలం ముగిశాక కొత్తగా ఎన్నికైన ప్రధాని అష్రఫ్‌ను నామినేట్ చేశాడు. 2023 జూలైలో అతడి ఆధ్వర్యంలో పీసీబీ మేనేజ్‌మెంట్ కమిటీ ఏర్పడింది. అష్రఫ్ పీసీబీ హెడ్‌గా ఉన్న కాలంలో పాకిస్థాన్ జట్టు రెండు ఐసీసీ టోర్నీల్లో ఆడింది. ఆసియా కప్‌తో పాటు వన్డే వరల్డ్ కప్‌లో ఫైనల్‌కు చేరలేకపోయింది. దాంతో, పాక్ జట్టు ఎంపికపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. ప్రపంచ కప్‌లో వైఫల్యానికి బాధ్యత వహిస్తూ బాబర్ ఆజం కెప్టెన్‌గా వైదొలిగాడు.

అనంతరం షాన్ మసూద్‌కు టెస్టు, వన్డే పగ్గాలు.. స్పీడ్‌స్టర్ షాహీన్ అఫ్రిదికి టీ20 సారథ్యం అప్పగించింది. కెప్టెన్లు మారినా కూడా పాక్ జట్టు రాత మారలేదు. ఆస్ట్రేలియాపై టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్ కావడమే కాకుండా.. న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌ను కోల్పోయింది.

# లండన్‌కు షమీ.. మార్చిలో పృథ్వీ షా పునరాగమనం



భారత స్టార్ బౌలర్ మహ్మద్ షమీ యువ ఓపెనర్ పృథ్వీ షాల పునరగామనం మరింత ఆలస్యం కానుంది. వన్డే వరల్డ్ కప్ తర్వాత జట్టుకు దూరమైన షమీ ప్రస్తుతం కాలిమడమ గాయం నుంచి కోలుకుంటున్నాడు. ఇక నిరుడు ఇంగ్లండ్ గడ్డపై జరిగిన వన్డే కప్‌లో గాయపడిన పృథ్వీ మోకాలి సర్జరీ నుంచి పూర్తిగా కోలుకోలేదు.

సొంతగడ్డపై జరిగిన వన్డే ప్రపంచ కప్‌లో ఇరగదీసిన షమీ అనూహ్యంగా దక్షిణాఫ్రికా పర్యటనకు దూరమయ్యాడు. కాలిమడమ గాయం నుంచి కోలుకుంటున్నఅతడు ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టుల్లో ఆడడం లేదు. అయితే.. ఈ స్పీడ్‌స్టర్ మెరుగైన చికిత్స కోసం త్వరలోనే లండన్ వెళ్లనున్నాడని సమాచారం.షమీ వెంట నేషనల్ క్రికెట్ అకాడమీ స్పోర్ట్స్ సైన్స్ హెడ్ నితిన్ పటేల్ కూడా వెళ్లే చాన్స్ ఉంది. షమీ, నితిన్‌లు గురువారం ఎన్‌సీఏలో ప్రాక్టీస్ సెషన్‌లో కనిపించారు. అయితే.. వీళ్లిద్దరూ లండన్ ఎప్పుడు వెళ్తారు? అనేది తెలియాల్సి ఉంది. ఐపీఎల్ 16వ సీజన్‌లో విఫలమైన షా.. ఇంగ్లండ్ గడ్డపై పరుగుల వరద పారించాడు. వన్డే కప్‌లో నార్తంప్టన్‌షైర్ జట్టుకు ఆడిన పృథ్వీ మోకాలి గాయంతో భారత్‌కు వచ్చాడు. ముంబైలో లిగమెంట్‌కు సర్జరీ చేయించుకున్నాడు. దాంతో, ఇరానీ ట్రోఫీతో పాటు, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలకు దూరమయ్యాడు. ఈ స్టార్ బ్యాటర్ మార్చిలో రీ ఎంట్రీ ఇచ్చే చాన్స్ ఉంది. కానీ, ముంబై క్రికెట్ అసోసియేషన్ మాత్రం షాను రంజీల్లో ఆడించాలనే పట్టుదలతో ఉంది. దాంతో, అతడు త్వరలోనే ప్రాక్టీస్ మొదలు పెట్టనున్నాడు. ఈ స్టార్ ఓపెనర్ ఐపీఎల్ 17వ సీజన్‌కు అందుబాటులో ఉంటాడా? లేదా? అనేది తెలియనుంది.

# హర్మన్‌ప్రీత్‌కు బాల రాముడి 'ప్రాణ ప్రతిష్ఠ' ఆహ్వానం




భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ ఆహ్వానం అందింది.

రామాలయ ట్రస్ట్ సభ్యులు ముంబైలో కౌర్‌కు ఇన్విటేషన్ అందించారు. దాంతో, టీమిండియా కెప్టెన్ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు చెప్పింది. రాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడకను కండ్లారా చూసేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఈ కార్యక్రమం భారతీయ సంస్కృతికి అద్దం పడుతుంది అని కౌర్ తెలిపింది.

అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామాలయం లో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠకు కౌంట్‌డౌన్ మొదలైంది. రెండు రోజులే ఉండడంతో నిర్వాహకులు ఆహ్వానాలు అందించే ప్రక్రియను వేగవంతం చేశారు. క్రికెటర్లలో మాజీ ఆటగాడు సచిన్ టెండూల్కర్ తో పాటు ఛేజ్ మాస్టర్ విరాట్ కోహ్లీ, భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ, రవిచంద్రన్ అశ్విన్ లకు ఇన్విటేషన్ ముట్టింది. రాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడకకు రామాలయ ట్రస్ట్ 7 వేల మందికి ఆహ్వానాలు పంపింది. వీళ్లలో రాజకీయ, సినీ ప్రముఖులతో పాటు క్రికెట్ దిగ్గజాలు కూడా ఉన్నారు. వీళ్లలో మాజీ సివిల్ సర్వీసెంట్లు, ఆర్మీ అధికారులు, న్యాయవాదులు, ఇంద్రజాలికులతో పాటు పద్మశ్రీ, పద్మ భూషన్ అవార్డు విజేతలు ఉన్నారు. జనవరి 22న మధ్యాహ్నం 12.20 గంటలకు రాముడి ప్రాణ ప్రతిష్ఠ జరుగనుంది.

# భారత్‌కు భంగపాటు

**జపాన్ చేతిలో ఓటమి**

**పారిస్ ఒలింపిక్స్ బెర్తు గల్లంతు**




రాంచీ: భారత మహిళల హాకీ జట్టుకు భంగపాటు. ప్రతిష్ఠాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించే అవకాశాన్ని అమ్మాయిలు చేజేతులా వదులుకున్నారు. సొంతగడ్డపై జరిగిన ఎఫ్ఐహెచ్ క్వాలిఫయర్స్ టోర్నీలో భారత్ సత్తాచాటడంలో విఫలమైంది. శుక్రవారం మూడు, నాలుగు స్థానాల కోసం జరిగిన వర్గీకరణ మ్యాచ్‌లో టీమ్ఇండియా 0-1తేడాతో జపాన్ చేతిలో ఓటమిపాలైంది. కనా ఉరాట(6ని) జపాన్‌కు ఏకైక గోల్ అందించింది. దీంతో విశ్వక్రీడలకు బెర్తు దక్కించుకునే మంచి అవకాశాన్ని భారత్ చేజార్చుకుంది. గెలిస్తే తప్ప పారిస్‌కు అర్హత సాధించే అవకాశం లేని పరిస్థితుల్లో అమ్మాయిలు తుదికంటా పోరాడినా లాభం లేకపోయింది. సెమీస్‌లో జర్మనీ చేతిలో ఓడిన భారత్‌కు తాజాగా జపాన్ చెక్ పెట్టింది. ఆది నుంచే దూకుడు కనబరిచిన జపాన్..భారత్ ఒలింపిక్స్ అవకాశాలపై నీళ్లు గుమ్మరించింది. మ్యాచ్‌లో తొలి రెండు క్వార్టర్‌లు జపాన్ ఆధిపత్యం ప్రదర్శిస్తే..మిగిలిన రెండు క్వార్టర్‌లో టీమ్ఇండియా గోల్ చాన్స్‌లను సద్వినియోగం చేసుకోలేకపోయింది. మ్యాచ్ మొత్తమ్మీద తొమ్మిది పెనాల్టీ కార్నర్లు లభించినా భారత్ గోల్స్‌గా మలువలేక మూల్యం చెల్లించుకుంది. ఎఫ్ఐహెచ్ టోర్నీలో అమ్మాయిల ప్రదర్శనపై పలువురు హాకీ అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టోక్యో(2020) ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచిన భారత్..ఈసారి కనీసం అర్హత సాధించలేక చతికిలపడింది.

# తనయ్, తన్మయ్ తడాఖా

హైదరాబాద్, ఆటప్రతినిధి: ప్రతిష్ఠాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీలో హైదరాబాద్ జోరు కొనసాగుతున్నది. సిక్కింతో జరుగుతున్న మ్యాచ్‌లో హైదరాబాద్ సంపూర్ణ ఆధిపత్యం కనబర్చింది.

తొలుత సిక్కిం తొలి ఇన్నింగ్స్‌లో 79 పరుగులకే ఆలౌటైంది. మన బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ 6 వికెట్లతో అదరగొట్టగా.. సీవీ మిలింద్ 4 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్.. 3 వికెట్లు కోల్పోయి 381 పరుగులు చేసింది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (137బీ 11 ఫోర్లు, 5 సిక్సర్లు) సెంచరీతో కదంతొక్కగా.. కెప్టెన్ తిలక్ వర్మ (70 బ్యాటింగ్), రోహిత్ రాయుడు (75), రాహుల్ సింగ్ (83) హాఫ్‌సెంచరీలు చేశారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**